ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



మంగళవారం | 28-04- 2026 | సంపుటి: 17, సంచిక: 26, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆




## చల్లటి కబురు

**రెండు తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్..**

**ఎండలతో బాటు అకాల వర్షాలు పడే ఛాన్స్..**

**మూడు రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుంది..**

**కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసిన అధికారులు..**

హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజాకలం) : ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు అందించింది. తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే మూడ్రోజుల పాటు ఏపీ, తెలంగాణలో వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు వాతావరణశాఖ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు ఎండలు దంచికొడుతుండగా.. మరోవైపు వానలు పడుతున్నాయి. ఉన్నట్లుండి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

తరువాయి 2వ పేజీలో...

### తెలంగాణలో

# కొత్త పార్టీకి ఏం పని?

## కవిత పార్టీపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**కేసీఆర్ చావు నేను ఎందుకు కోరుకుంటా**

**అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చిట్ చాట్**

**బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదు**

**కేసీఆర్ చనిపోతే నాకేం వస్తుంది**



హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజాకలం) : అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత కొత్త పార్టీ టీఆర్ఎస్ ఏర్పాటుపై రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో కొత్త పార్టీకి ఏం పని అన్న రేవంత్ రెడ్డి ఉన్న పార్టీ ఉంటుందా.. పోతుందా అని చమత్కరించారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదని రేవంత్ ఎద్దేవా చేశారు. చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా ఒకటే అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదని తెలిపారు. ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవని జోస్యం చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

# ఇదో చిల్లర ప్రభుత్వం

## ఆ మాటలేంటి? ఆ కూతలేంటి?

**సోనియా గాంధీ చెప్పినా.. నేను రాజీపడలేదు**

**బొందల పద్దట్లు అయింది: కేసీఆర్**

**BRS జిల్లా, రాష్ట్ర కమిటీలు రద్దు.. కేసీఆర్ సంచలన నిర్ణయం**

**ప్రభుత్వానికి చేతకావట్లేదు: తెలంగాణ ప్రజలు ఆవేదన**



హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజాకలం) : తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని కేసీఆర్ తెలిపారు. బొందల పద్దట్లు అయిందని తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని కేసీఆర్ చెప్పారు. ఇదో చిల్లర ప్రభుత్వం.. ఆ మాటలు ఏంటి? ఆ కూతలేంటి? అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని కేసీఆర ఫైర్ అయ్యారు. తేజస్వి వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట

తరువాయి 2వ పేజీలో...

### ఆధునిక వ్యవసాయంతో రైతులకు

# అధిక ఆదాయం సాధ్యం

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**- గ్రామ స్థాయికి శాస్త్రవేత్తలు రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకం**

**- రఘునాథ పాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**



ఖమ్మం రఘునాథపాలెం, ఏప్రిల్ 27: ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మొదటి కార్యక్రమంగా రైతుల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను తెలుసు కోవాలని సూచించారు. వచ్చే మే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల్లో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలు ఇవ్వాలని కోరారు. రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల పాటు 51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చన్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు. రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



# సిగ్నల్ కష్టాలకు చెక్

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సరికొత్త లక్ష్యం

**- మారుమూల పల్లెల్లో నెట్‌వర్క్ విప్లవానికి నాంది**

**-కేంద్ర టెలికాం శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి**

**- మూడు జిల్లాల్లో 25 కొత్త బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదన**



2లో


गृह मंत्रालय भारत सरकार

# మన జనాభా లెక్కలు మన అభివృద్ధి

(జనాభా లెక్కలు 2027 మొదటి దశ)

స్వీయ గణన (SE) పై సాధారణ ప్రశ్నలు మరియు వాటి సమాధానాలు (భాగం-1)

## స్వీయ గణన అంటే ఏమిటి?

స్వీయ గణన అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. దీనిలో మీరు గణన అధికారి కోసం వేచి ఉండకుండా, SE పోర్టల్ (se.census.gov.in)లో మీ కుటుంబ వివరాలను మీరే స్వయంగా పూరించి దాఖలు చేయాలి.



**స్వీయ గణన తప్పనిసరా?**
లేదు, ఇది ఒక అదనపు సౌకర్యం. మీరు దీన్ని చేయకపోతే, ఫీల్డ్ విజిట్ సమయంలో ఒక గణన అధికారి (ఎన్యుమరేటర్) డేటాను సేకరిస్తారు.

**నేను ఏ భాషలోనైనా స్వీయ గణన చేయగలనా?**
ఈ సౌకర్యం హిందీ, ఇంగ్లీష్ మరియు 14 భారతీయ భాషలలో అందుబాటులో ఉంది.

**స్వీయ గణన కోసం ఇంటర్నెట్ అవసరమా?**
అవును, పోర్టల్‌ను యాక్సెస్ చేయడానికి ఇంటర్నెట్ అవసరం.

**నా సమాచారం సురక్షితమేనా?**
అవును, డేటా అంతా సురక్షితంగా, ఎన్‌క్రిప్ట్ చేయబడి ప్రభుత్వ సర్వర్‌లలో స్టోర్ చేయబడుతుంది.

**SE ID అంటే ఏమిటి మరియు దాని ఉపయోగం ఏమిటి?**
సమాచారాన్ని దాఖలు చేసిన తర్వాత, మీకు ఒక ప్రత్యేకమైన 11 అంకెల SE ID (SMS/ఇమెయిల్ ద్వారా కూడా) లభిస్తుంది, దీనిని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి తప్పనిసరిగా చూపించాలి.

**SE IDని మర్చిపోతే ఏమవుతుంది?**
పోర్టల్‌లో నమోదు చేసుకున్న మొబైల్ నంబర్‌ను ఉపయోగించి దీనిని పొందవచ్చు.

**స్వీయ గణన తర్వాత గణన అధికారి వస్తారా?**
అవును, గణన అధికారి మీ ఇంటికి వచ్చి SE IDని ఉపయోగించి మీ వివరాలను ధృవీకరిస్తారు.

**నేను ఏవైనా పత్రాలను అప్‌లోడ్ చేయాలా?**
ఏ పత్రాలనూ అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదు

**పోర్టల్‌లో సహాయం అందుబాటులో ఉందా?**
పోర్టల్‌లో యూజర్ గైడ్, ఫ్లోచార్ట్‌లు, ట్యుటోరియల్ వీడియోలు, తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు టూల్‌టిప్‌లు ఉన్నాయి.

CBC 19108/13/0043/2627

టోల్ ఫ్రీ - 1855

మన బాధ్యతను నెరవేరుద్దాం, జనగణనలో పాల్గొందాం CensusIndia2027

# తెలంగాణలో కొత్త పార్టీకి ఏం పని?

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ కుటుంబ సభ్యులు తెచ్చి పెట్టుకున్న నటన చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే.. రంగు, రుచి లేదన్నారు. కుటుంబ పెద్ద తర్వాత వారసత్వం వస్తుందని తెలిపిన రేవంత్ కేసీఆర్ చనిపోతే తనకేం వస్తుందని పేర్కొన్నారు. 'కేసీఆర్ చావు నేను ఎందుకు కోరుకుంటా.. కేసీఆర్ ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది, కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి. కేసీఆర్ మరమనిషో.. కాదో కుటుంబసభ్యులకే తెలుసు. వివక్ష లేని పాలన మాది.. మాకు ప్రతి పక్షమే లేదు" అని సీఎం స్పష్టం చేశారు.

**భద్రతలో కొత్త అడుగు...**మహిళలు, పిల్లల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మహిళల భద్రత కోసం ఇప్పటికే షీ టీమ్స్, స్టాండ్ విత్ హర్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అదే దిశలో తాజాగా 'స్పందన (తక్షణ రక్షణ)' బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి స్పందన వాహనాలకు ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర పోలీసులు, పీస్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో స్పందన టీమ్‌ల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడా లంటే భద్రత అత్యవసరమని పేర్కొన్నారు. మహిళలు విద్య, వ్యాపార రంగాల్లో స్వేచ్ఛగా ముందుకు సాగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. మహిళలపై వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్పందన టీమ్‌లు బాధితుల వద్దకు చేరుకుని ముందుగా మానసిక ధైర్యాన్ని కల్పించి, అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం, సమాజం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాల ప్రభావం కారణమని పేర్కొంటూ, డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ బారినపడిన వారికి రీహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు. సమాజంలో బాధ్యతా భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతో మంజూరు చేయడం, స్వయం సహాయక సంఘాలకు భారీగా బ్యాంకు రుణాలు కల్పించడం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహిళలను బస్సుల యజమానులుగా చేయడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలలు, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు, ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ ఏర్పాటు వంటి పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపీలు, ఉన్నత పోలీస్ అధికారులు, హైదరాబాద్ పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇదో చిల్లర ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడలేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్ సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని ఆయన వెల్లడించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని కేసీఆర్ కొనియాడారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, బీబీజేపీ నేతలు ఏంచ చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. నన్ను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారని కేసీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నో సార్లు చెప్పిన విషయాన్ని కేసీఆర్ ప్రస్తావించారు. సోనియా గాంధీ ఎన్నిసార్లు చెప్పినా తాను రాజీపడలేదని.. అది తన చిత్తశుద్ధి అని కేసీఆర్ వెల్లడించారు. చంద్రబాబుతో జై తెలంగాణ అనిపించేందుకే 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకున్నామని గుర్తుచేశారు. మిత్రుడు అశోక్ గులాటీ సలహాతోనే రైతుబంధు పథకం తీసుకొచ్చినట్లు కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర నిర్ణయం తీసుకున్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు.

# చల్లటి కబురు

మొదటి పేజీ తరువాయి...

రాబోయే మూడ్రోజుల పాటు కూడా ఇలాంటి పరిస్థితులే ఉండే అవకాశముంది. ఎండలతో పాటు అకాల వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. అరేబియా మహా సముద్రం, బంగాళాఖాతం నుండి వీస్తున్న గాలుల ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. నేడు, రేపు హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక ఉపరితల గాలులు దక్షిణం లేదా నైరుతి వైపు వీచే అవకాశముంది. ఏప్రిల్ 28న ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముంది. ఇక నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, భువనగిరి, మేడ్చల్, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏప్రిల్ 29 నుండి నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, వరంగల్, సిద్దిపేట, భువనగిరి, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హన్మకొండ, మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట, గద్వాల్, మహబూబా బాద్, నిజామాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మే 3వ తేదీ వరకు పలుచోట్ల వానలు కురుస్తాయని హైదరా బాద్ వాతావరణశాఖ స్పష్టం చేసింది. ఎండలతో పాటు అకాల వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక ఏపీలో చూస్తే.. ఏప్రిల్ 27 నుంచి 30వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని ఐఎండీ స్పష్టం చేసింది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని హెచ్చరించింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలో 30వ తేదీ వరకు వానలు పడతాయని స్పష్టం చేసింది. అటు ఏపీలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుకుంటు న్నాయి. 45 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు వేడిగాలులు, ఉక్కబోతతో అల్లాడిపోతున్నారు.

# సిగ్నల్ కష్టాలకు చెక్

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సరికొత్త లక్ష్యం - మారుమూల పల్లెల్లో నెట్‌వర్క్ విప్లవానికి నాంది**

**-కేంద్ర టెలికాం శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి - మూడు జిల్లాల్లో 25 కొత్త బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదన**



ఖమ్మం ఏప్రిల్ 27(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఖమ్మం ఎంపీ, కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. 'డిజిటల్ ఇండియా'లో భాగంగా ప్రతి పల్లెకు హై-స్పీడ్ ఇంటర్నెట్ చేరాలనే లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా 25 కొత్త బీఎస్ఎన్ఎల్ (4+/5+) టవర్లను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర టెలికాం కార్యదర్శి అమిత్ అగర్వాల్ ను సోమవారం ఢిల్లీ లో కలిసి విన్నవించారు. ఈ మేరకు అవసరమైన ప్రాంతాల పూర్తి వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి అందజేశారు.

**మారుమూల పల్లెల్లో కమ్యూనికేషన్ కరువు**

నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలు, ఎల్‌డబ్ల్యూఈ (మావోయిస్టు ప్రభావిత) ప్రాంతాలు మరియు సరిహద్దు గ్రామాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ప్రభుత్వ సేవలు పొందే సామాన్యులకు ఈ నెట్‌వర్క్ సమస్య పెద్ద అడ్డంకిగా మారిందని వివరించారు. ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**25 గ్రామాల్లో కొత్త టవర్ల కోసం ప్రతిపాదన**

నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంతో పాటు సరిహద్దు జిల్లా అయిన మహబూబాబాద్ ను కలిపుకొని మొత్తం 25 సమస్యాత్మక ప్రాంతాల జాబితాను ఎంపీ అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట మండలంలోని కొత్త కన్నాయిగూడెం, కాంట్లం, చెన్నపురం, పాల్వంచ మండలంలోని మందారికాలపాడు, కారేగట్టు, సారెకల్లు, మొండికట్ట, రెడ్డిగూడెం, ములకలపల్లి మండలంలోని పాత గుండాలపాడు, గండిప్రోలు గ్రామాల్లో టవర్లు అవసరమని పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా: ఖమ్మం రూరల్ (కస్నా తండా), మధిర (నిధానపురం), ముదిగొండ (పమ్మి), కల్లూరు (వెన్నవల్లి), బోనకల్ (గోవిందాపురం ఎల్), ఎన్కూర్ (జన్నారం), వైరా (రెబ్బవరం), చింతకాని (నేరడ), రఘునాథపాలెం (పంగిడి), పెనుబల్లి (టేకులపల్లి) ప్రాంతాలను ప్రతిపాదించారు.

మహబూబాబాద్ జిల్లా: బయ్యారం మండలంలోని మిర్యాలపెంట, కొయ్యగూడెం, తిమ్మపురం, వెంకటాపురం, జగత్రావుపేట గ్రామాల్లో నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ ప్రాంతాల్లో 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వస్తే గిరిజన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు పడతాయని ఎంపీ రఘురాం రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన టెలికాం కార్యదర్శి... రాష్ట్ర టెలికాం అడిషనల్ డీజీతో మాట్లాడి ఎంపీ సూచించిన 25 టవర్ల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం

మొదటి పేజీ తరువాయి...

రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆహార భద్రత చాలా కీలక అంశంగా మారనుందని, పెరుగుతున్న జనాభా, భూసారం తగ్గడం వంటి సమస్యలు కీలకం కానున్నాయని అన్నారు. వ్యవసాయం సరైన పరిజ్ఞానంతో చేయగలిగితే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు.

రైతులు యూరియా వాడకం వీలైనంత వరకు తగ్గించాలని అన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్వయంగా రైతేనని, ఆయన పంట పొలాలలో యూరియా వినియోగించడం జరగదని, ఆర్గానిక్ ఫార్మింగ్‌తో మంచి లాభాలు ఉంటాయని అన్నారు. రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు.

మనం తినే ఆహారం కలుషితం కావద్దని, నేడు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన మేధావులు వచ్చారని, రైతులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచేలా చర్యలు

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- విస్తృతమైన రోడ్లు, 24 గంటల విద్యుత్, సరిపడా త్రాగునీరు**

**- రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**- నగరంలోని 16వ డివిజన్ లో కలెక్టర్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, ఏప్రిల్ 27( ప్రజా కలం న్యూస్)

సౌకర్యవంతమైన రోడ్లలు, ప్రజలకు మెరుగైన జీవన వసతులతో పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ 16వ డివిజన్ ద్వసంలాపురం లో ఒక కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్లు, సైడ్ డ్రెన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, సరిపడా తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ తో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు.

రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన నదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మంకు పలు నేషనల్ హైవేలు అదుబాటులోకి వచ్చాయని, రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, నగరానికి ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల అభ్యర్ధన మేరకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని వారి అమలు అధికారులుగా వేగవంతం చేస్తామని అన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రులు ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

యూజీడీ పనులు, అధునికంగా వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రభుత్వ మార్గదర్శకత్వం లో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఆనతరం ద్వసంలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే పై మున్నేరు రైల్వే బ్రిడ్జ్ వద్ద వంతన, ఖమ్మం కు ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాయింట్ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. పనులు వేగ వంతంగా చేపట్టి రహదారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పోరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెగ తాగేస్తున్నారు..

**రికార్డు స్థాయిలో బీర్ల విక్రయాలు - ఎండనుంచి ఉపశమనానికి..**

**షాక్ కి గురిచేస్తున్న ఎక్సయిజ్ గణాంకాలు - అమ్మకాలు మరింత పెరిగే అవకాశం**




హైదరాబాద్, ఏప్రిల్ 27 :

తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాల్లో 45 డిగ్రీలకుమించి నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రంలో బీర్ల విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు బీర్లను సేవిస్తున్నారు మందుబాబులు. దీంతో ఎండల వల్ల బీర్ల విక్రయాలు రికార్డ్ సృష్టిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి సమ్మర్‌లో బీర్ల సేల్స్ భారీగా పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశముంది. దీంతో బీర్ల విక్రయాలు మరింత పెరుగుతాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. దీంతో బీర్ల కొరత రాకుండా ఉత్పత్తిని పెంచుతున్నాయి కంపెనీలు. బీర్ల సరఫరాలో ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మార్చిలో బీర్ల విక్రయాలు ఏకంగా 50.78 లక్షల కేసులకు చేరుకున్నాయి. గత ఏడాది మార్చిలో 39.05 లక్షల కేసులు అమ్ముడవ్వగా.. ఈ ఏడాది మార్చిలో ఏకంగా 30 శాతం వృద్ధి చెందాయి. బీర్ల ధరలు పెరిగినప్పటికీ.. ఎండ వేడి నుంచి ఉపశమనం కోసం మందుబాబులు చిల్డ్ బీర్లను తాగేస్తున్నారు. దీంతో బీర్ సేల్స్ భారీగా పెరిగిపోతున్నాయి. దీంతో ఎక్సైజ్ శాఖకు కూడా ఆదాయం గణనీయంగా పెరుగతోంది. ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు చాలామంది బీర్లను తాగేందుకు ఇష్టపడుతున్నారు. అందుకే సేల్స్ ఒక్కసారిగా పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. అటు ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయాలు 2.5 శాతం తగ్గాయి. ఇక మార్చిలో మొత్తం విక్రయాలు రూ.3,845 కోట్లకు చేరుకున్నాయి. మార్చి 31న ఒక్కరోజే రూ.410.87 కోట్ల విక్రయాలు జరిగాయి. అయితే ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ సేల్స్ మాత్రం స్వల్పంగా తగ్గాయి. గత ఏడాది మార్చిలో 31.46 లక్షల కేసులు అమ్ముడుపోగా.. ఈ సారి 30.67 లక్షల కేసులకు చేరుకున్నాయి. అంటే గత ఏడాదితో పోలిస్తే 2.5 శాతం తగ్గుదల నమోదైందని చెప్పవచ్చు. ఇక ఈ ఏడాది మార్చిలో రూ.3,485 కోట్ల ఆదాయం మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రాగా.. గత ఏడాది రూ.3126 కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో ఏకంగా 11.49 శాతం వృద్ధి నమోదైందని చెప్పవచ్చు. భానుడు ఉగ్రరూపం దాల్చుతున్న క్రమంలో ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ కంటే బీర్లకే ఎక్కువమంది ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక జూన్ వరకు ఎండ ప్రభావం ఉండే అవకశముంది. దీంతో బీర్ల విక్రయాలు మరింతగా పెరుగుతాయిన ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఏప్రిల్‌లో కూడా భారీగా సేల్స్ జరగ్గా.. గణాంకాలు ఇంకా బయటకు రాలేదు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్



ఎండపల్లి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2005-2006 10వ తరగతి విద్యార్థులు చాలా అద్భుతంగా నిర్వహించుకోవడం జరిగింది దీనిలో పూర్వ విద్యార్థులు పాల్గొని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులను సగర్వంగా స్వాగతిస్తూ ఉపాధ్యాయులను వారు చేసిన సేవలను గుర్తుచేస్తూ వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు శివప్రసాద్, రమేష్, రవీందర్, సత్యం, ఉమా, మల్లికార్జున్, భూమయ్య, రాజేశం, శ్రీనివాస్, శంకర్, విద్యా వాలంటీర్ మల్లేశం పాల్గొనగా ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థు లు పొనగంటి అంజి, ఎండి హఫీజ్, వేణు, అరిగెల తిరుపతి, మిట్ట నరేష్, పడిదం నరేష్, అత్తిన శివ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత జయంతి సందర్భంగా పళ్లు పంపిణీ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు పాల్గొని రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొండూరి రాజేశ్, కార్యదర్శి గుండా శివ, కోశాధికారి కోటగిరి సంతోశ్, వాసవి క్లబ్ గ్రేటర్ మెట్ పల్లి మాజీ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన సురేశ్ బాబు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్గా సురేష్ బాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంతకు ముందు సీఐగా పని చేసిన అనిల్ కుమార్ నూతన సీఐ సురేష్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని వెల్లడించారు

## ఈతకు వెళ్లి ప్రమదశావత్తు నీటిలో మునిగి బాలుడు మృతి

గొల్లపల్లి ఏప్రిల్ 27 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో బుగ్గారం మండలం బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి రితేష్ అనే13 సంవత్సరాల బాలుడు, లోత్తునూర్ గ్రామంలోనీ ఓ వివాహ వేడుకలో పాల్గొని మధ్యాహ్నం భోజనం చేసి తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో ఈత కొట్టడానికి వెళ్లగా ఇద్దరికి ఈత రావడంతో వారు బయటకు వచ్చారు రితేష్ కు ఈత రాక ప్రమాదవశాత్తు నీటిలో మునిగాడు ఇద్దరు స్నేహితులు అది గమనించి గ్రామస్తులకు సమాచారం అందించగా అంతలోనే నీటిలో మునిగిపోయాడు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బావిలో మునిగిన బాలుని ఆచూకీ కోసం గ్రామంలోని ఈతగాళ్లను దింపి వెలికి తీసి వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు మృతుని తల్లి కాంపల్లి మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు ఈత రాని వాళ్ళు బావులు, చెరువులు లాంటి ప్రదేశాలలో ఈత వెళ్లకుండా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. బుగ్గారం ఎస్సై సతీష్ , గొల్లపల్లి హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబుల్ వేణు,శ్రీనివాస్ కు ఉన్నారు



# ఆర్టీసీ కార్మికుల పట్టుదలకు దక్కిన విజయం

- సీఎం,మంత్రుల,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



గోదావరిఖని,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు సాగించిన పోరాటం ఫలించడంతో పారిశ్రామిక ప్రాంతంలో సంబరాలు మిన్నంటాయి. కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గోదావరిఖని బస్ డిపో ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ల చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహంకాళి స్వామి,పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యత ముందు ప్రభుత్వం తలవంచిందని,వారి పట్టుదలే ఈ విజయానికి పునాది అని కొనియాడారు. సమ్మె కాలంలో అసువులు బాసిన నర్సంపేట డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,ఇప్పటికే హామీ ఇచ్చిన విధంగా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించి భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. కార్మికులు ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు,సామాజిక సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుని ఈ సానుకూల నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కార్మికుల పక్షాన నిలిచి,వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని వారు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం కార్మిక లోకానికి గర్వకారణమని,హక్కుల సాధనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీకార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యకర్తలు,ఆర్టీసీ డ్రైవర్లు, క్లీనర్లు,డిపో సిబ్బంది పాల్గొని సంఘీభావం తెలిపారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

ఎండపల్లి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట, ఎండపల్లి గ్రామాలు ఆదివారం ఆధ్యాత్మిక కాంతుల తో కళ కళలాడాయి. త్రికాల జ్ఞాని, కాలజ్ఞాన ప్రవర్త కుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్స వాలు భక్తి పారవశ్యం తో వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తి వాతావరణం లో మహోత్సవాల సందర్భంగా రెండు గ్రామాలు పండుగ వాతావరణాన్ని సంత రించుకున్నాయి. దేవాలయాలు భక్తుల రాకపోకల తో కళకళలా డగా విశ్వబ్రాహ్మణ కుటుంబాలు సంప్రదాయరీతిలో కార్యక్రమాల ను నిర్వహించాయి. గ్రామమంతా భజనలు, మంగళ వాయిద్యాల నినాదాలతో మార్మోగింది. బోనాల తో భక్తి వ్యక్తీకరణ గుల్లకోట గ్రామం లో మహిళలు బోనాలు మోసు కుంటూ ఊరంతా శోభా యాత్రగా తీసుకెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు స్వామివారికి బోనాలు సమ ర్పించి తమ కోరికలు తీర్చు కోవాలని ప్రార్థించారు. డప్పు మేళాలు, భజనల మధ్య భక్తి ఉత్సాహం మరింత ఉప్పొంగింది. యజ్ఞ యాగాల తో ఆధ్యాత్మిక కాంతి ఎండపల్లి గ్రామంలోని స్వామివారి ఆలయంలో యజ్ఞ యాగాలు, హోమాలు నిర్వ హించబడినాయి. పండి తులు వేద మంత్రోచ్చారణల మధ్య



ప్రత్యేక పూజలు జరపగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఆలయం మొత్తం ఆధ్యాత్మిక స్ఫూర్తితో నిండిపోయింది. సామూహిక ప్రార్థనలు, శాంతి కోసం ఈ సందర్భంగా భక్తులు బ్రహ్మంగారి ఆశీస్సులతో గ్రామాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ప్రార్థించా రు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తి శ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక తగా నిలిచింది. సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం గ్రామ పెద్దలు మాట్లా డుతూ ప్రతి సంవత్సరం జరిగే ఈ ఆరాధన మహోత్సవా లు గ్రామ ఐక్యతను బలపరుస్తా యని యువత కూడా సంప్రదా యాలను కొనసాగించడం ఆనంద దాయకమని పేర్కొన్నారు. ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సామూహిక తకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు.

## రుద్రంగిలో ఘనంగా బిఆరెస్ పార్టీ అవిర్బవ దినోత్సవం



రుద్రంగి, ఏప్రిల్ 27,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి బిఆరెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో బిఆరెస్ పార్టీ అవిర్బవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దయ్యాల కమలాకర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ పార్టీగా స్థాపించి సబ్బండ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన పార్టీగా బిఆరెస్ పార్టీ ప్రజల గుండెల్లో నిలిచిందని అన్నారు. మాజీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి రైతాంగం విద్య వైద్య అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప నేత కెసిఆర్ అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలంతా మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని బిఆరెస్ జెండా మళ్ళీ రాష్ట్రంలో రెపరెపలాడుతుందని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఉప్పులూటీ గణేష్, చేప్యాల గణేష్ నాయకులు, గంగం మహేష్, మంచే రాజేశం, కంటే రెడ్డి,దయ్యాల నారాయణ, దయ్యాల పెద్దులు, నాగులపెల్లి రవీందర్, అల్లూరి గంగారెడ్డి, సింగరాపు గంగారెడ్డి, గెంటే ప్రశాంత్, ఏనుగుల రాజు, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు,ఇర్గం రాజేశం, బొడ్డు మల్లేశం, లంకదాసరి మణిదీప్, ఎల్లాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య కోసం బోర్ మోటర్ కు భూమిపూజ



రుద్రంగి, ఏప్రిల్ 27, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని 8వ వార్డు మెంబర్ పుదరి మహిపాల్ ఆధ్వర్యంలో బోర్ మోటార్ కు భూమిపూజ చేశారు. సర్పంచ్ గండి నారాయణ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 8వ వార్డులో నీటి సమస్య ఉందని వార్డు మహిళలు తెలపడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనె స్పందించిన ఎమ్మెల్యే నీటి సమస్యను తీర్చాలని బోర్ మోటార్ కు నిధులు మంజూరు చేసారని అన్నారు. అడగడమే ఆలస్యం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నా ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. నీటి సమస్య తీర్చడానికి ఇప్పటివరకు 8 బోర్ మోటార్లు నూతనంగా ఏర్పాటు చేశామని అన్నారు. వార్డు మహిళలు మాట్లాడుతూ.. నీటి సమస్య ఉందని బోర్ మోటార్ కావాలని అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు,గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, వార్డు మెంబర్లు అంబటి శ్రీనివాస్, గుగ్గిళ్ల వెంకటేష్, గంధం మనోజ్ నాయకులు, గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, దయ్యాల శ్రీనివాస్, గడ్డం స్వామి, లింగంపెల్లి నర్సయ్య, ఆకుల గగన్, ఆకుల మణిసాయి, జలందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం

- కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్

- ఘనంగా వాసవి మాత జయంతి



పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు. ఆదివారం ఐడీఓసీ పెద్దపల్లిలో యువజన,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వాసరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం,సేవా భావం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన,పర్యాటక శాఖ అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్మికులకు మెరుగైన సేవలే లక్ష్యం

- జిల్లా కార్మిక శాఖాధికారిగా మహమ్మద్ రఫీ బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ కార్మిక శాఖాధికారిగా మహమ్మద్ రఫీ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈయన కరీంనగర్ జిల్లా కార్మిక శాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్మిక శాఖాధికారి హేమలతపై విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్ పమేళా సత్పతి, హేమలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో రఫీకి ఇంచార్జీ బాధ్యతలను అప్పగించారు. బాధ్యతల



స్వీకరణ అనంతరం రఫీ మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న కార్మిక శాఖకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు మెరుగైన సేవలందిస్తూ,సుపరిపాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ రఫీకి పలు కార్మిక సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నోడల్ ఆఫీసర్ అండ్ సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ,గోదావరిఖని కార్మిక శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన దువాక మౌనిక - దివంగత సంజీవ్ ల కూతురు అంజలి రాణి వివాహం ఆదివారం వెంకటాపూర్ గుట్ట ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెట్పల్లి నియోజకవర్గంకు చెందిన వైద్యులు, సీనియర్ నాయకులు జేఎన్ వెంకట్ సతీమణి జెఎన్ సునీత, కోరుట్ల మాజీ జెడ్పిటిసి కొంతం రాజు, కోరుట్ల ఏం సి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత - గంగాధర్, స్థానిక నాయకులు, మాజీ సర్పంచ్ దాడిశెట్టి రాజేశం, దారిశెట్టి గణేశ్, కృష్ణా రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వాసవి మాత జయంతి సందర్భంగా పూజలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27(ప్రజా కలం) పట్టణంలో ఆర్య వైశ్య సంఘం అధ్యర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మ వారి జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలతో అభిషేకం చేశారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు బత్తుల నరేశ్, మునుగొండ నరేశ్, రెబ్బాస్ మహేశ్, మసూల ప్రవీణ్, కాజా అజీమ్, నాయకులు గజం రవికాంత్, రైసోద్దిన్, ఆర్య వైశ్య సంఘ సభ్యులుమహిళలు పాల్గొన్నారు



ప్రజా కలం
మంగళవారం, ఏప్రిల్ 28, 2026

## హిట్ తక్కువ.. హిస్టరీ ఎక్కువ

ప్రజల నమ్మకమే పార్టీకి ప్రాణం.. అది కోల్పోతే ఎంతటి వారైనా చరిత్ర పుటల్లో పేర్లుగా మిగలడం అనివార్యం.'తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రం ఎప్పుడూ ఆసక్తికరమే. సిద్ధాంతాల కంటే సంచలనాలకే ఇక్కడ పెద్దపీట. పవర్‌కోసం పుట్టి.. విలీనాల్లో ముగిసిన పార్టీల కథలుమెజారిటీ పార్టీలు మనుగడ కోసం పెద్ద పార్టీల్లో కలిసిపోతున్నాయి. సిద్ధాంతం కంటే వ్యక్తుల చుట్టూ రాజకీయాలు తిరగడం వల్ల నేత వెనుకబడితే పార్టీ కనుమరుగవుతోంది. క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ లేకపోవడం, కేవలం ఎన్నికల ముందే హడావుడి చేయడం కూడా పలు సందర్భాలలో కనిపించింది.తెలుగు రాజకీయ చరిత్రను గమనిస్తే.. 'ప్రజల నమ్మకమే పార్టీకి ప్రాణం.. అది కోల్పోతే ఎంతటి వారైనా చరిత్ర పుటల్లో పేర్లుగా మిగలడం అనివార్యం జాగృతి నేత, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు తెలుగు రాష్ట్రాల్లో మరోసారి 'ప్రాంతీయ పార్టీల' ప్రస్థానంపై చర్చ మొదలైంది. ఉమ్మడి ఎపినుంచి నేటి విభజిత రాష్ట్రాల వరకు తెలుగు రాజకీయ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టాయి, కొన్ని చరిత్ర సృష్టించాయి, మరికొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి గమనిస్తే ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ గురించి చెప్పాలి. తెలుగు రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీ అంటే గుర్తొచ్చే మొదటి పేరు తెలుగుదేశం.1982లో నందమూరి తారకరామారావు స్థాపించిన ఈ పార్టీ కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని రికార్డు సృష్టించింది. ఢిల్లీ పెత్తనానికి వ్యతిరేకంగా 'తెలుగువారి ఆత్మగౌరవం' నినాదంతో పుట్టిన ఈ పార్టీ, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అధికార పీఠంపై ఉండి తన ఉనికిని చాటుకుంటోంది. మరోవైపు, రైతు నాయకుడు ఆచార్య ఎన్.జి. రంగా స్థాపించిన కషికార్ లోక్ పార్టీ, రాజగోపాలాచారి స్థాపించిన స్వతంత్ర పార్టీ ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో బలమైన ముద్రవేసినప్పటికీ, కాలక్రమేణా పెద్ద పార్టీల్లో విలీనమై అంతర్ధానమయ్యాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా సమితి 1971 లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలకు గాను 10 గెలిచి ప్రభంజనం సృష్టించినా, చివరకు కాంగ్రెస్‌లో విలీనమై ఒక అధ్యాయాన్ని ముగించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 ఆగస్టు 26న తిరుపతిలో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం 18% ఓట్లు సాధించినా రెండేళ్లకే కాంగ్రెస్‌లో విలీనమైంది. మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి స్థాపించిన జై సమైక్యాంధ్ర, వి.వి. లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ వంటివి ఓటర్లను ఆకట్టుకోవడంలో వెనుకబడ్డాయి. రాష్ట్రవిభజనను వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి 2014లో జై సమైక్యాంధ్ర పార్టీ పార్టీని స్థాపించారు. ఆ ఎన్నికల్లో ఈ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. మెజారిటీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. ఎన్నికల తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ దెబ్బతిన్నది. తర్వాత ఆయన బిజెపిలో చేరిపోయారు. ఎన్‌టిఆర్ మరణానంతరం లక్ష్మీపార్వతి స్థాపించిన ఎన్‌టిఆర్ టిడిపి, నందమూరి హరికృష్ణ స్థాపించిన అన్నా టిడిపి కూడా వారసత్వ పోరులో నిలబడలేకపోయాయి. ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ 2006లో రాజకీయ సంస్కరణల కోసం స్థాపించిన లోక్ సత్తా పార్టీ కూకట్‌పల్లి నుంచి ఒక సీటు గెలిచినప్పటికీ, కాలక్రమేణా ఎన్నికల రాజకీయాలకు దూరమైంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ వివిధ ప్రజాసంబంధ అంశాలపై ఆ పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పోరాటాలు సాగిస్తున్నారు. ఇక సంచలనాల కె.ఎ.పాల్ 2008లో రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ ప్రజాశాంతి పేరిట ప్రాంతీయ పార్టీని స్థాపించారు. 2009లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాల్లో పోటీ చేసినా చెప్పుకోదగ్గ ఓట్లు సాధించలేకపోయింది. తర్వాత 2019 లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. పాల్ స్వయంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసి కేవలం 3,046 ఓట్లు (0.3%) మాత్రమే సాధించారు. 2024లో విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసినప్పటికీ, కేవలం 7,529 ఓట్లు మాత్రమే పొంది ఓటమి పాలయ్యారు. ఈ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రాజకీయ ప్రభావం చాలా తక్కువనే చెప్పాలి. తెలంగాణ సాధన సమితి పేరిట ఆలే నరేంద్ర స్థాపించిన ఈ పార్టీ తర్వాత టిఆర్ఎస్ (ప్రస్తుతం బిఆర్ఎస్)లో విలీనమైంది. అలాగే తల్లి తెలంగాణ పార్టీ పేరిట ప్రస్తుత కాంగ్రెస్ ఎంఎల్‌సి, నటి విజయశాంతి స్థాపించిన ఈ పార్టీ కూడా తర్వాత టిఆర్ఎస్‌లో విలీనమైపోయింది. అయితే ఈ రెండు పార్టీలను తమ పార్టీలో చేర్చుకునేంతవరకు ఆదరించిన కెసిఆర్ తర్వాత నరేంద్ర, విజయశాంతికి మొండిచేయి చూపడమేగాక వారు పార్టీ నుంచి వెళ్లిపోయేలా వ్యవహరించారన్న విషయం ప్రచారంలో ఉంది. అటువంటి కెసిఆర్ పార్టీని వ్యతిరేకిస్తూ ఇప్పుడు స్వయంగా ఆయన కూతురు కవిత వేరుకుంపటి పెట్టడం చర్చనీయమైంది. గతంలో జై తెలంగాణ పార్టీ పేరిట పి. ఇంద్రారెడ్డి స్థాపించిన పార్టీ ఆయన మరణం తర్వాత ఉనికిని కోల్పోయింది. ఆయన సతీమణి కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి తర్వాత కాలంలో కెసిఆర్ పంచన చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ పరిరక్షణ సమితి పేరిట బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన పార్టీ కూడా ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయింది. విభజిత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వారసత్వ యుద్ధం, సినీ గ్లామర్ రెండు ప్రధాన పార్టీలకు జన్మనిచ్చాయి. కాంగ్రెస్ అధిష్టానంపై తిరుగుబాటు చేసి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఒక ప్రాంతీయ పార్టీగా అత్యంత వేగంగా అధికారంలోకి వచ్చింది.. రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చుకుని 2019లో భారీ విజయాన్ని అందుకుంది. అయితే శివ కుమార్ అనే వ్యక్తి 2010 -11 ప్రాంతంలోనే 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ' పేరును కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేయించారు. జగన్ మోహన్‌రెడ్డి తన పార్టీకి ఇదే పేరును వాడుతుండటంతో, శివకుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనదేనని, జగన్ తన పేరును అక్రమంగా వాడుకుంటున్నారని ఆయన కోర్టును ఆశ్రయించారు. జగన్ పార్టీని తన పార్టీలో విలీనం చేయాలని లేదా జగన్ కొత్త పేరు పెట్టుకోవాలని ఆయన వాదించారు. ఈ వివాదం నడుస్తున్న సమయంలోనే, జగన్ మోహన్‌రెడ్డి వర్గం శివకుమార్‌తో చర్చలు జరిపింది. చివరకు శివకుమార్ తన పార్టీని జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడానికి అంగీకరించారు. దీనితో సాంకేతికంగా శివ కుమార్ స్థాపించిన పార్టీయే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా కొనసాగింది. ఈ విలీనం తర్వాత, కేంద్ర ఎన్నికల సంఘం జగన్ మోహన్‌రెడ్డిని పార్టీ అధ్యక్షుడిగా గుర్తిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 'ఫ్యాన్' గుర్తును కేటాయించింది. మరోవైపు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 'వైఎస్ఆర్' అంటే 'యువజన శ్రామిక రైతు' కాంగ్రెస్ పార్టీ అని అర్థం. అయితే, దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఫోటో, పేరును వాడుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అభ్యంతరం వ్యక్తం చేసింది. కానీ జగన్ తన పార్టీ పేరులో వైఎస్ఆర్ అంటే 'యువజన శ్రామిక రైతు' అని స్పష్టం చేయడంతో ఆ వివాదం సద్దుమణిగింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సుదీర్ఘ పోరాటం తర్వాత 2024లో ఎపి ప్రభుత్వంలో భాగస్వామిగా మారి కీలక శక్తిగా ఎదిగింది. 2014, మార్చి 14న హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ఈ పార్టీని ప్రకటించారు. పార్టీ స్థాపించిన వెంటనే వచ్చిన 2014 ఎన్నికల్లో జనసేన నేరుగా పోటీ చేయలేదు. 'రాష్ట్ర విభజన' నేపథ్యంలో అనుభవం ఉన్న నాయకత్వం కావాలని భావించి టిడిపి -బిజెపి కూటమికి మద్దతు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో కూటమి విజయంలో జనసేన కీలక పాత్ర పోషించింది. 2019లో జనసేన తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగింది. వామపక్షాలు, బిఎస్‌పితో కలిసి కూటమిగా పోటీ చేసింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను జనసేన 137 స్థానాల్లో పోటీ చేసింది. కేవలం 1 స్థానంలో (రాజోలు -రాపాక వరప్రసాద్- తర్వాత ఆయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు) మాత్రమే విజయం సాధించింది.18 లోక్‌సభ స్థానాల్లో పోటీచేసి, ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం సీట్లనుంచి పోటీ చేసి, స్వల్ప తేడాతో రెండు చోట్లా ఓటమి పాలయ్యారు.

### ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అమృత్సర్ లోని
## స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన మంత్రి

**- దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి అడ్లూరి, మాజీ ఎంపీపీ పిఎస్ఆర్**



ధర్మపురి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

పంజాబ్ రాష్ట్రం లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని సోమవారం రోజున సందర్శించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అమృత్‌సర్ చేరుకున్న మంత్రి ముందుగా గురుద్వారాలోని పవిత్ర సరస్సు వద్ద శుద్ధి స్నానం చేసి అనంతరం స్వర్ణ దేవాలయం లోకి ప్రవేశించి గురుగ్రంథ్ సాహిబ్ కు నమస్కరించి దేశం రాష్ట్రం ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంత్రిని సాదరంగా ఆహ్వానించి ఆలయ విశిష్టతలు, చరిత్ర గురించి వివరించారు. తరువాత మంత్రి గురుద్వారా సంప్రదాయం ప్రకారం లంగర్ సేవలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. స్వర్ణ దేవాలయం వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు దేశ ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు ప్రతీ కలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తో పాటు ఆ రాష్ట్ర ప్రోటోకాల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో**

ఎండపల్లి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రం లో సోమవారం రోజున భారాస పార్టీ ఆధ్వర్యం లో భారాస పార్టీ ఆవి ర్భావ రజతోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎండపల్లి మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ పార్టీ జెండా ఎగురవేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం తెలంగాణ రావడం కోసం తెలంగాణ అస్తిత్వం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం పుట్టిన పార్టీ నేటికి 25 వసంతాల ఉత్సవాలు జరుపు కోవడం చాలా సంతోషంగా ఉందని కెసిఆర్ తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో యావత్ తెలంగాణ జాతిని ఏకం చేసి స్వరాష్టం సాధించే దిశగా ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారే అని తెలియజేస్తూ అలాగే స్వరాష్ట్ర సాధనలో ఎందరో విద్యార్థులు అమరులయ్యారు మరెందరో వ్యక్తులు తెలంగాణ కోసం ఆత్మా ర్పణ చేసుకున్నారు వారి త్యాగా లు చిరస్మరణీయం సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే ఎన్నో సంక్షేమ పథకాలు విద్యా వైద్యం అభివృద్ధి కార్యక్రమాలు గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఎన్నో చేశారు. రానున్న రోజుల్లో మళ్ళీ వారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని సుభిక్షంగా బంగారు తెలంగాణ దిశగా నిర్మాణం చేస్తారని ఆశిస్తూ అందరికీ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమం లో మండల పార్టీ అధ్యక్షులు



సింహాచలం జగన్, నాయకులు మారం జలంధర్ రెడ్డి, గాజుల మల్లేశం, సర్పంచ్ గాదం భాస్కర్, ఉప సర్పంచ్ మేరుగు జంపయ్య, రామడుగు రాజేష్, అల్లే వెంకటేష్, ముక్తి చందు, ఇప్పల రాజు, మేకల రాజేశం, మైలారపు సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు తనుగుల జగతి, కోడి గంగయ్య, అన్నమనేని శ్రీపతి రావు, వనం రమణ, ఉప్పు రాజయ్య, చెల్పూరి లచ్చయ్య, తుర్క రాంరెడ్డి, గంగాధరి రాజేష్, సబ్బ రవి, దేవి నరేష్, గాజుల నరేష్, బత్తిని రవి, మంతెన సతీష్, బొంగాని సురేష్, వేణు, భాస్కర చారి, మ్యాకల అనిల్, గాజుల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర.. ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27( ప్రజా కలం ప్రతినిధి )

రైతులకు మద్దతు ధర ధ్యేయమే ప్రభుత్వ లక్ష్యం అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుఅన్నారుఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో సోమవారం సహజ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించరు. ఈ కేంద్రాన్ని ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎఫ్పీఓ చైర్మన్ కుంభాల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు గ్రామంలోనే ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి పూర్తి లబ్ధి పొందాలని కోరారు. ఎఫ్పీఓ ద్వారా రైతులకు పారదర్శకంగా సేవలు అందుతాయని, వెంటనే ఆన్‌లైన్చెల్లింపులు జరుగుతాయని తెలిపారు.తేమ శాతం 17% లోపు ఉండేలా, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్, గ్రామ పరిపాలన అధికారి జి. రాజేశం, సభ్యులు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగాధర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, మండల నాయకులు, ఎఫ్పీఓ డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పలు ఫిర్యాదులను పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.






## ఐకెపి సెంటర్ సర్వీస్ వైర్ తగిలి రెండు బైకులు డీ ఒకరు మృతి ఇరువురికి తీవ్ర గాయాలు



ధర్మారం, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామ ఐకెపి సెంటర్ వద్ద ఆదివారం రోజున ఉదయం అందాద 8:30 గంటల ప్రాంతం లో ఎండపల్లి గ్రామానికి చెందిన సంఘ కుమార్, అతని తల్లి మృతురాలు అయిన సంఘ మల్లవ్వ తో కలసి కీచు లాటపల్లి గ్రామానికి వెళ్తుండగా ఎర్రగుంట పల్లి ఐకేపీ సెంటర్ వద్ద దాని నిర్వాహకుడు అయినా రాచూరి మల్లారెడ్డి యొక్క ఆదేశాల మేరకు అట్టి సెంటర్ లో పనిచేసే వాళ్ళు అయినా దండవేణి నందయ్య, చేపూరి రాజయ్య, సాయిల్లా రాజమల్లు, సాయిళ్ల పోచమల్లు అను వారలు కలసి ఎస్ హెచ్-7 రోడ్డు కి అడ్డంగా నిర్లక్ష్యంగా ఒక కరెంట్ సర్వీస్ వైర్ ను ఐకేపీ సెంటర్ కి తీసినారు. ఇట్టి వైర్ ఇలా రోడ్డు కి అడ్డంగా ఉండడం వలన అది కనపడక పోయే సరికి ధర్మారం వైపు వస్తున్నా బానోత్ ప్రవీణ్ అను వ్యక్తి నడుపుతున్న బైక్ నంబర్ టీజీ 02 బి 8158 కి సర్వీస్ వైర్ తగలగా అట్టి బైక్ అదుపు తప్పి సంఘ కుమార్ నడుపు తున్న బైక్ నంబర్ టీఎస్ 21 4823 కు గుద్దు కోగా, వీరు ఇద్దరు కింద పడినారు మరియు కుమార్ కి ఎడమ కాలుకి అతని తల్లి మృతురాలు మల్లవ్వ కి తలకి గాయాలు అయినవి. వీరిని వెంటనే కరీంనగర్ లోని దవాఖానకి తీసుకువెళ్లి చికిత్స చేసిస్తుండగా సంఘ మల్లవ్వ ప్రమాదం వలన తీవ్ర గాయాల తో వన్ హాస్పిటల్ లో మృతి చెంది నదని ఆమె కుమారుడు అయినా కుమార్ పిర్యాదు మేరకు ఐకేపీ సెంటర్ నిర్వాహకుడు, అందులో పని చేస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వేసవి సెలవుల్లో ఈతకు వెళ్లే విద్యార్థుల ను హెచ్చరించిన ఎస్సై

ధర్మపురి, బుగ్గారం ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం లో పలు గ్రామాల తల్లిదండ్రులకు విద్యార్థుల ను వేసవి సెలవుల నేపథ్యం లో విద్యార్థులు, యువకులు బావుల్లో కాలువల, చెరువుల లో ఈతకు వెళ్లి విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు జరుగు తున్నాయి. బావుల్లో ఈత కొట్టడం అత్యంత ప్రమాదకరం కావున, పిల్లలు ఈత కొరకు వెళ్లకుండా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలని పిల్లలు ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా మంచి పుస్తకాలు




చదవడం, క్రీడలు, ఇతర మంచి అలవాట్లలో పాల్గొనడం కోసం తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎవరైనా ఈతకు వెళ్లిన పక్షంలో వారి తల్లిదండ్రులు, గార్డియన్లు తప్పనిసరిగా పిల్లల వెంట ఉండాలని గ్రామస్థులు బావుల వద్ద భద్రతా చర్యలు తీసుకుని, అవసరమైన ప్రదేశాల లో హెచ్చ రిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని గ్రామాల లో దప్పు తో టామ్ టామ్ (డోలు) ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించి న పక్షం లో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని బుగ్గారం ఎస్సై జి సతీష్ తెలిపారు.

## రాజారాంపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున రైతు సంఘం ఏర్పాటు

**- రైతు సంఘం అధ్యక్షులుగా మ్యాకల సంజీవ్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక**



ఎండపల్లి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో రైతులందరూ కలిసి సమావేశమై శ్రీ మల్లికార్జున రైతు సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి రైతు సంఘం కమిటీలో అధ్యక్షులుగా మ్యాకల సంజీవ్, ఉపాధ్యక్షులుగా జల్లెల్ల రామయ్య, గన్నేరువరం సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఈరు లింగయ్య, సహాయ కార్యదర్శిగా దుర్గం శ్రీనివాస్ అలియాస్ అర్జయ్య, గోపనవేని జలపతి, కోశాధికారిగా గాజుల రామస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గోలే సునీల్, మంతెన రామయ్య ముఖ్య సలహాదారు లుగా ఏలేటి భాస్కర్ రెడ్డి, గోపినవేని గంగాచలం, దుర్గం లింగయ్య, రైతుల అందరి తో రైతు సంఘం ఏర్పాటు చేయడ మైనది. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన సుమారు వందమంది పైచిలుకు రైతులు పాల్గొనడం జరిగింది. రైతులను ఉద్దేశించి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్య లు ఉన్న, యూరియా కొరత, వ్యవసాయ పనిముట్లు, కానీ నూతన వంగడాలు, కానీ శాస్త్ర వేత్తలతో వ్యవసాయ అధికారులతో చర్చించి రైతులకు మేలు జరిగేలా అండగా ఉంటామని శ్రీ మల్లికార్జున రైతు సంఘం అధ్యక్షులు మ్యాకల సంజీవ్ యాదవ్ తెలిపారు.

## జగ్గాసాగర్‌లో నూతన కాలువ పూడిక తీత పనులు ప్రారంభం

మెట్ పల్లి రూరల్ ,ఏప్రిల్ 27,(ప్రజా కలం):మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పరిధిలో నూతనంగా కాలువల పూడి క తీత పనులను సర్పంచ్ పుల్ల సాయగౌడ్ జగన్ ప్రారంభించారు. కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ, వేసవికాలం కావడంతో ఉదయం 10 గంటల్లోపు పనులు పూర్తి చేసుకొని వెళ్లాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నిమ్మల సాయమ్మ, కోరం బావయి, ఫీల్డ్ అసిస్టెంట్ కోరం వినోద్, కూలీలు పాల్గొన్నారు.



## క్రీడలను ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు

### - ఎస్ఐ మోతీరాం నాయక్



రుద్రంగి, ఏప్రిల్ 27, (ప్రజాకలం ప్రతినిధి)

క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ మోతీరాం నాయక్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో హైస్కూల్ వద్ద స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జిల్లా వాలీబాల్ అసోషియేషన్ ఆద్వర్యంలో నిర్వర్తిస్తున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని స్థానిక ఎస్ఐ మోతీరాం, సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి లు ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేసవి క్రీడా శిక్షణను క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. వ్యసనాలకు అలవాటు పడకుండా సమ్మర్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. శిక్షణ శిబిర విద్యార్థుల సౌకర్యాల కోసం సర్పంచ్ గండి నారాయణ రూ. 5 వేలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకులం గంగారాం, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, స్పోర్ట్స్ అధ్యక్షుడు గంగం మహేష్, వాలీబాల్ కోచ్ అక్కెనపెల్లి దేవా నాయకులు గడ్డం శ్రీనివాస్, చెప్యాల గణేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి జగ్గాసర్‌లో 14 ఏళ్ల ఆడపిల్లలకు హెచ్ పి వి టీకా కార్యక్రమం విజయవంతం

మెట్ పల్లి రూరల్ ,ఏప్రిల్ 27:(ప్రజా కలం):మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వ ఆరోగ్య శ్రామికులు చేపట్టిన హెచ్ పి వి టీకా కార్యక్రమం పి హెచ్ సి (పి హెచ్ సి ) జగ్గాసాగర్‌లో ఘనంగా జరిగింది.




సోమవారం రోజున 14 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలకు హెచ్ పీ వి (హ్యూమన్ ప్యాపిల్లోమా వైరస్) టీకా వేయడం జరిగింది. ఈ టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్ వంటి మహిళల్లో రెండవ అత్యంత మైన సాధారణ క్యాన్సర్‌ను ప్రతిరూపం చేసే వైరల్ సంక్రమణల నుంచి రక్షణ అందుతుంది.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివాని ప్రధానంగా పాల్గొని, పిల్లలకు టీకాలు వేసి, తల్లిదండ్రులకు వివరణాత్మక సమాచారం అందించారు. గూడూరు తిరుపతి సర్పంచ్ వెల్లుల్ల, ఉపసర్పంచ్ రాజశేఖర్, ఏఎన్ఎంలు ప్రియదర్శిని, ప్రమీల, ఆశా వర్కర్లు లావణ్య, వినయ శ్రీ లు కూడా పాల్గొన్నారు. వారంతా కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ టీకా పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంది. 14 సంవత్సరాల వయస్సు గల అందరూ ఆడపిల్లలు తప్పకుండా ఇప్పించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని పిల్లల ఆరోగ్యాన్ని రక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాల్లో క్యాన్సర్ సంక్షోభాన్ని తగ్గించేందుకు గట్టి అడుగు వేయడం జరుగుతోంది.ఆరోగ్య శాఖ అధికారులు, హేచ్ పి వి టీకా వేసుకోవడం ద్వారా మా గ్రామ పిల్లలు జీవితభరం క్యాన్సర్ భయం లేకుండా ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు

## దొంగతనం కేసును 24 గంటల్లో ఛేదించిన ధర్మపురి పోలీసులు

### - ఇద్దరు మైనర్ల పట్టివేత జువైనల్ హోమ్ కి తరలించిన పోలీసులు

ధర్మపురి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి )జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో నిన్న అనగా తేదీ 26.04.2024 ఆదివారం రోజున ధర్మపురి పట్టణ ప్రాంతం లో నివాసముండే రాపర్తి ప్రభాకర్ ఇంట్లో దొంగతనం జరిగి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి దొంగతనాన్ని ఛాలెంజ్ గా తీసుకొని కేసును 24 గంటల్లో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకోవడం జరిగింది. అట్టి నిందితులు మైనర్లు కావడం తో వారిని జువైనల్ జడ్జి ముందు ప్రవేశపెట్టి జువైనల్ హోమ్ కి తరలించడం జరిగినది. త్వరగా దొంగల్ని పట్టుకున్న సిబ్బందిని అభినందించడ మైనది. ఈ సంద ర్భంగా ధర్మపురి ప్రాంతంలో ప్రజలకు తెలియజేయడమే మనగా వేసవి సెలవులకు వెళ్లే వారు ఇంటి పక్కన వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని. రాత్రిపూట లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసి వెళ్ళాలి. విలువైన ఆభరణాలు ఉంటే ఇంట్లో ఉంచకుండా వారితో పాటు తీసుకు వెళ్లాలని ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు.

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

### - సుల్తానాబాద్ తహసీల్దార్‌కు వినతి

సుల్తానాబాద్,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గోవును తక్షణమే జాతీయ ప్రాణి గా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సుల్తానాబాద్ పట్టణానికి చెందిన గో సంరక్షకులు సోమవారం స్థానిక తహసీల్దార్ ఎండి.బషీరుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గో సంరక్షకులు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించి,తక్షణమే జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరారు.

ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయం తీసుకోవాలని, లేనియెడల రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.గోమాతకు ఏ చిన్న హాని జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ డిమాండ్‌కు మద్దతుగా పట్టణంలో సుమారు 4వేల మందితో సంతకాలు సేకరించి,ఆ ప్రతులను తహసీల్దార్‌తో పాటు జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల నిర్వాహకులు బండారి సూర్యం, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,గోశాల సభ్యులు లెక్కల గంగాధర్,సాదుల కరుణాకర్, కొమురవెల్లి శ్రీధర్,అశోక్,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్కారీ బడిలో హైటెక్ చదువు

### - మంథనిలో ఏఐ,రోబోటిక్స్ శిక్షణ ప్రారంభం



మంథని,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర ఐటీ మరియు ఈసీ శాఖల ఆధ్వర్యంలో టీ–ఫైబర్ మరియు సూపర్ టీచర్ సంస్థల భాగస్వామ్యంతో మంథని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సూపర్ సమ్మర్ కంప్యూటర్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ మరియు రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ శిక్షణ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుమలత ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటన మేరకు,భవిష్యత్ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో డిజిటల్ అంతరాన్ని తగ్గించి,వారికి నాణ్యమైన సాంకేతిక విద్యను సరదాగా అందించడమే ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ శిక్షణలో ఇప్పటికే 65 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతిరోజూ రెండు సెషన్లలో తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు,రామగుండంలో మే 3 నుండి 9 వరకు,పెద్దపల్లిలో మే10 నుండి 16 వరకు,మరియు సుల్తానాబాద్‌లో మే 17 నుండి 23 వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం మే 26న పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తామని తెలిపారు.వేసవి సెలవులను వృధా చేయకుండా ఇటువంటి ఆధునిక సాంకేతిక శిక్షణలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ రవీందర్,డి.కుమార్,కె.శ్రీనివాస్, విజయ్,శ్రీనివాస్,సీఆర్‌పీ రాధిక మరియు టీ–ఫైబర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

### - మే 10 వరకు ఆన్‌లైన్ ద్వారా స్వీయ నమోదుకు అవకాశం

### - ధాన్యపు రాశుల కొనుగోళ్లలో వేగం..అక్షరాస్యతలో జిల్లా ముందంజ



పెద్దపల్లి,ఏప్రిల్ 26 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దేశ భవిష్యత్తును నిర్దేశించే జనగణన 2027 ప్రక్రియలో జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనాభా గణన విధివిధానాలు,ధాన్యపు సేకరణ లక్ష్యాలు మరియు విద్యా రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు.

**అంతర్జాలం ద్వారా స్వీయ నమోదు**

1881వ సంవత్సరం నుండి ప్రతి పదేళ్లకోసారి నిర్వహించే జనాభా గణన,ఈసారి పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు తమ వివరాలను తామే అంతర్జాలం se.census.gov.in ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇలా నమోదు చేసుకున్న వారికి వచ్చే 11 అంకెల ప్రత్యేక సంఖ్యను మే 11న ఇంటికి వచ్చే గణన అధికారులకు అందజేయాలని సూచించారు.మే 11నుండి జూన్ 9 వరకు మొదటి దశలో గృహ వివరాల సేకరణ జరుగుతుందని,ఇందులో భాగంగా నీటి సౌకర్యం, ఇంధనం వంటి 33 రకాల అంశాలను నమోదు చేస్తారని వివరించారు. ఈ సమాచారం అత్యంత గోప్యంగా ఉంటుందని,ఎవరూ భయాందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**ధాన్యపు సేకరణలో పారదర్శకత**

ప్రస్తుత యాసంగి కాలంలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని,ఇందుకోసం 112 బియ్యం మరలను రైస్ మిల్లులు కేటాయించామని తెలిపారు.గతంలో ఒక్క రోజులోనే 19 వేల టన్నుల ధాన్యం సేకరించిన అనుభవం మన జిల్లాకు ఉందని గుర్తు చేశారు.బియ్యం అప్పగింత ప్రక్రియలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**విద్యా రంగంలో పెద్దపల్లి మేటి**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా నాణ్యత పెంపునకు తమ పరిపాలన యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ చెప్పారు.340 ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేక పర్యవేక్షకులను పంపడం వల్ల విద్యార్థుల్లో చదివే సామర్థ్యం, గణిత నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు.ఈ పురోగతిని గుర్తించిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జిల్లాగా ఎంపిక చేసిందని వెల్లడించారు.జిల్లాలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

### - జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లిలో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పార్టీ జెండాను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించి,పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు కేవలం క్యాలెండర్‌లోని ఒక తేదీ మాత్రమే కాదని, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు మరియు అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన చారిత్రాత్మక రోజని కొనియాడారు.మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి జై తెలంగాణ అంటూ గర్జించిన సందర్భాలను ఆయన గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో ఎండిన నేలలు సస్యశ్యామలం అయ్యాయని, సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,నాయకులు పెంచాల శ్రీదర్,పూదరి చంద్రశేఖర్,రామగిరి చంద్రమౌళి,బెక్కం ప్రశాంత్,కాశీపాక వాసు,ఫహీం,దాసరి శ్రీనివాస్,పల్లె మధు,ముఖీం,రఫియొద్దీన్, జుబేర్,స్వామి వివేక్ పటేల్,జక్కుల శ్రీకాంత్,ఆతిక్, నాగులమల్యాల శ్రవణ్, నూగిళ్ళ వీరేశం, మనోజ్,అజార్, ముభాషీర్, మునీర్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రుల్లో వైద్యుల భర్తీకి ఇంటర్వ్యూలు

### - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్

పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఈనెల 30న వాక్–ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి మరియు నందిమేడారం సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న మూడు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టుల కోసం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా,ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియుఒక సెట్ జిరాక్స్ ప్రతులతో ఏప్రిల్ 30నఉదయం 11 గంటలకు పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఎంపికైన వైద్యులకు నెలకు రూ. 1లక్ష వేతనం ఉంటుందని,ఇతర వివరాల కోసం 8499061999 లేదా 9492457809 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## మేడిపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షుడు పింజరి బొర్రయ్య



మెట్ పల్లి రూరల్,ఏప్రిల్ 27: (ప్రజా కలం): మెట్ పల్లి మండలం మేడిపల్లి లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడిపల్లి గ్రామంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పింజరి బొర్రయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం పుట్టిన బిఆర్ఎస్, నేడు 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. పోరాటాల నుంచి పుట్టిన ఈ పార్టీ, 26వ ఏట అడుగుపెడుతున్న సందర్భంలో ప్రజా పక్షపాతిగా తన ప్రస్థానాన్ని మరింత ఉధృతం చేస్తామని తిరుపతి రెడ్డి అన్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ పింజరి హరీష్, పీసు గంగాధర్, బందిల శంకర్, గడ్డం మనోజ్ గౌడ్, అంబటి వెంకన్న, మారు శేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చెప్పాల లింగం, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి ను సన్మానించిన కొమిరెడ్డి




మెట్ పల్లి:(కోరుట్ల)ఏప్రిల్ 27 (ప్రజా కలం) మెట్ పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో గత మూడు సంవత్సరాల నుండి జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న నాడెం అరుణ్ కుమార్ సోమవారం బదిలీపై వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి బార్ అసోసియేషన్ లో వేడుకలు నిర్వహించి వారిని పూలమాలలు శాలువతో సత్కరించారు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి కేసుల పరిష్కారంలో భాగంగా పి ఎల్ సి, లోక్ అదాలత్ లు నిర్వహిస్తూ ప్రజలకు ఉచిత న్యాయం పొందే విధానాన్ని, రాజీ మార్గాన్ని పై అవగాహన కల్పించే వారని కొనియాడారు. రాజీ విధానాన్ని ప్రోత్సహిస్తూ వారి తీసుకున్న చొరవను అభినందించినారు భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఆకర్షించారు

## పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### - అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

ఎండపల్లి, ఏప్రిల్ 27 : ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఎండపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కిష్టనావు పేట, సంకెనపల్లి, కొత్తపేట, పాత గూడూర్, ముంజంపల్లి, మారేడు పల్లి ఉండేడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్ల తిరుపతి అఫిషియల్ పర్సన్ ఇంచార్జ్ కే నాగ సంకీర్త్, మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, గూడ రాంరెడ్డి, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ ఆర్ ఐ అన్వేష్, ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఏ ఈ ఓ, గ్రామ సర్పంచులు, జీరెడ్డి మహేందర్ రెడ్డి, కందికట్ల అమృత రాజేష్, కొంగల జగదీశ్వర్ రెడ్డి, బాలసాని శారద–మల్లేశం గౌడ్, కొడిపెల్లి కొమరమ్మ–శ్రీనివాస్, ఆవుల మమత–తిరుపతి, సింగిరెడ్డి లింగారెడ్డి, దర్శనాల నరేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్, చిలుకూరు చంద్రమౌళి, సంజీవ్, శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, మంజుల, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, సంఘం కార్యదర్శి, సిబ్బంది, హమాలీలు, వరి ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతుల నుండి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.సోమవారం సుల్తానాబాద్ మండలంలోని సుగ్లంపల్లి పిపిసి ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం సందర్శించి,ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని తెలిపారు.కేంద్రాల్లో తూకం,తేమ శాతం కొలతలు సక్రమంగా నిర్వహించాలని,ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు రశీదులు ఇవ్వాలని ఆదేశించారు.అదేవిధంగా,ధాన్యం మిల్లులకు పంపించే ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ లో వివరాలు సకాలంలో నమోదు చేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని పిపిసి ఇంచార్జ్‌లకు తెలిపారు.ఈ సందర్భనలో డి.ఎం.శ్రీకాంత్,సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీని కలిసిన సిఐ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### వల్లంపల్లిలో సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన కోరుట్ల నూతన సిఐ






జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని కోరుట్ల సిఐ లక్ష్మీనారాయణ అన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలోని సిసి టివి తో పాటు సిసి కెమెరాలను కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలుపుతూ సీసీటీవీ కెమెరాను అలసట లేని, విశ్రాంతి తీసుకొని పోలీస్ గా అభివర్ణించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన బెహరాన్ మిత్ర బృందాన్ని సిఐ అభినందించారు. సీఐగా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమంగా వల్లంపల్లికి రావడం, కెమెరాలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ ప్రోగ్రాం– రోడ్డు భద్రత నియమాలు, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి, వల్లంపల్లి గ్రామ సర్పంచ్ భూమేశ్ ఉప సర్పంచ్ రమ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, మన ఊరు ఫౌండేషన్ చైర్మన్ నవీన్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి



నిర్మల్ ఏప్రిల్ 27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో పెర్టిలైజర్ షాపుల బందు విజయవంతం: రవాణా ఖర్చుల నిరసన

పాలేరు ఏప్రిల్ 27(ప్రజా కలం న్యూస్ )

ఎరువులు, పురుగుమందుల డీలర్లపై స్టాక్ పాయింట్‌ల నుంచి వస్తువులు తీసుకురావడానికి రవాణా ఖర్చులు వేస్తున్నారని నిరసిస్తూ, కూసుమంచి మండలంలోని అన్ని ఫెర్టిలైజర్, పురుగుమందు దుకాణాలు సోమవారం పూర్తిగా బంద్ చేశాయి. ఈ నిరసన బంద్ విజయవంతం కావడంతో పాటు, మండల కేంద్రంలో ప్రదర్శన కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎండి రంజాన్ అలీ మాట్లాడుతూ, “రాష్ట్ర స్థాయి అసోసియేషన్ పిలుపునిమీదే ఈ బంద్‌ను నిర్వహించాం. డీలర్లు ఎదుర్కొంటున్న రవాణా ఖర్చుల సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది” అని తెలిపారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఇంటూరి నారాయణ మాట్లాడుతూ, “కంపెనీలు ఎరువులు, పురుగుమందుల సరఫరాలో ఏదైనా ఒక లింక్ (సబ్–డీలర్ వ్యవస్థ) పెట్టడానికి మొహరు పెట్టకూడదు. ఇలాంటి విధానాలతో రైతులపై అధిక ఆర్థిక భారం పడుతోంది. డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి” అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు శ్యాంసుందర్ రెడ్డి, కన్నయ్య, తిరుపతిరావు, కూరపాటి సందీప్, హరీష్, చెన్నారెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన ద్వారా డీలర్ల సమస్యలు అధికారుల దృష్టికి చేరాలనే ఉద్దేశ్యం ఉంది.




# అర్జీదారుల దాహం తీర్చే అధికారుల ముందడుగు

### - ఉచిత మజ్జిగ పంపిణీ..మిషన్ వాత్సల్య స్టాల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు,డీసీపీ రాంరెడ్డితో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుండి తమ సమస్యల విన్నపం కోసం కలెక్టరేట్‌కు వచ్చే సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఉచిత మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అంతకంటే ముందు,కలెక్టరేట్ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిషన్ వాత్సల్య–బాలల పరిరక్షణ సేవలు స్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. బాలల హక్కుల రక్షణ,అనాథ పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సహాయం,పిల్లల దత్తత వంటి అంశాలపై అర్హులకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి.కృష్ణ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది, మహిళాశిశు సంక్షేమశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పార్టీ ప్రతిష్టతను అధిష్టానం కాపాడాలి

### - కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, సీనియర్ నాయకులు మహ్మద్ షాకీర్ సిద్ధికి, మాన్కల గంగాధర్ - నాయకత్వ లోపంపై సీనియర్ల ధ్వజం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తోందని, పార్టీ పతిష్టత కోసం అధిష్టానం తక్షణ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, సీనియర్ నాయకులు మహ్మద్ షాకీర్ సిద్ధికి,మాన్కల గంగాధర్ లు డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా కోమిరెడ్డి జ్యోతి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పటి వరకు పార్టీకి విజయం దక్కకపోవడం ఆవేదనకరమని పేర్కొన్నారు. వరుస ఓటమిలకు స్పష్టమైన నాయకత్వ లోపమే కారణమని విమర్శించారు. ఇటీవల మెట్‌పల్లి మున్సిపల్ కో– ఆప్షన్ ఎన్నికల్లో పార్టీ వ్యవహరించిన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థికి కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వడం పార్టీ బలహీనతను బహిర్గతం చేసిందని మండిపడ్డారు. సొంత అభ్యర్థిని గెలిపించుకోలేని పరిస్థితి పార్టీ అంతర్గత విభేదాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. పార్టీకి అధిష్టానం ఉన్నదా? ఉంటే ఇలాంటి పరిణామాలు ఎలా చోటుచేసుకుంటున్నాయి? అంటూ నేతలు ప్రశ్నించారు. రాబోయే నామినేటెడ్ పదవులను నలభై సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకులకే కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని పక్కనబెట్టి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నేతలకు పదవులు ఇవ్వడం తగదని హెచ్చరించారు. కోమిరెడ్డి జ్యోతి విజయం తర్వాత ప్రజల్లో ఆదరణ పొందే నాయకత్వం లేకపోవడంతో పార్టీ మూడో స్థానానికి పడిపోయిందని విశ్లేషించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 26 వార్డుల్లో కేవలం 6 స్థానాలకు మాత్రమే పరిమితమవడం పార్టీ బలహీనతను స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. నలభై ఏళ్లుగా కృషి చేసిన సీనియర్ కార్యకర్తలు గుర్తింపు లేక ఇంటికే పరిమితమవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి కోరుట్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యం ఇచ్చి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమండ్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యామ రాజయ్య, సంతోష్ రెడ్డి, అందే మారుతి బాపూజీ, మరంపెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కడసారి వీడ్కోలుకు కష్టాల దారి

### - శవం సాక్షిగా సాగిన స్వచ్ఛ భారత్

పెద్దపల్లి,ఏప్రిల్ 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కడసారి వీడ్కోలు పలికే వేళ..ఆ కుటుంబం గుండెకోతతో శ్మశానానికి చేరుకుంది. కానీ అక్కడ ఎదురైన దృశ్యం వారిని మరింత దిగ్భ్రాంతికి గురిచేసింది. అది శ్మశానవాటికలా లేదు,మృగాలు సంచరించే అడవిని తలపిస్తోంది. అడుగు తీసి అడుగు వేయలేని విధంగా పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు చూసి గ్రామస్థుల సహనం నశించింది. దీంతో మృతదేహాన్ని పక్కనే ఉంచి, చేతికి పనిచెప్పిన అరుదైన, బాధాకరమైన ఘటన పెద్దపల్లి జిల్లా ఆకెనపల్లిలో చోటుచేసుకుంది. అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలోని వైకుంఠధామం నిర్వహణ లోపంతో అధ్వాన్నంగా తయారైంది. ఏప్రిల్ 26న గ్రామంలో ఒక అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని అక్కడికి తీసుకురాగా,దహన సంస్కారాలు నిర్వహించేందుకు కనీసం దారి కూడా లేని పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ మేరుగు పోచయ్య యాదవ్,గ్రామస్థులు, మృతదేహాన్ని అక్కడే ఉంచి స్వయంగా రంగంలోకి దిగారు. సుమారు రెండు గంటల పాటు చెమటోడ్చి,గొడ్డళ్లు, పారలతో ముళ్ల పొదలను తొలగించి దారిని శుభ్రం చేశారు. ఆ తర్వాతే కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రభుత్వం శ్మశానవాటికల కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నా,యంత్ర సామగ్రి ఉన్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి దుస్థితి దాపురించిందని స్థానికులు మండిపడుతున్నారు. మనిషి గౌరవప్రదంగా సాగిపోయే చివరి మజిలీని కూడా ముళ్లమయం చేయడం అధికారుల బాధ్యతారాహిత్యమేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి శ్మశానవాటికను నిత్యం శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని,లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.



# ప్రజాస్వామ్యానికి 'సమాచార హక్కు' వెన్నెముక

### రాష్ట్ర సమాచార కమిషనర్.. దేశాల భూపాల్

### - ఆర్టీఐ మెటీరియల్ అందుకున్న ఎస్.ఎచ్.వి.ఎస్ ములుగు అధ్యక్షుడుసర్వేశ్వరావు



వాజేడు ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులని, వారికి నిజమైన స్వాతంత్ర్యం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) –2005 సమర్థ అమలుతోనే సాధ్యమని రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ‘సమాచార హక్కు వికాస సమితి’ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆర్టీఐ కమీషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ,.. 2005లో వచ్చిన ఈ చట్టం దేశంలో పారదర్శక పాలనకు బీజం వేసిందని కొనియాడారు. చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, అప్పుడే అవినీతిని అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఆర్టీఐ మెటీరియల్ అందజేత...

ములుగు జిల్లా సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు సర్వేశ్వర్రావు ముతేబోయిన మహేందర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ చేతుల మీదుగా ములుగు జిల్లా అధ్యక్షుడు ఆర్టీఐ స్టడీ మెటీరియల్‌ను మరియు చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలను అందుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రజలకు చట్టంపై మరింత అవగాహన కల్పించాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్..సమాచార కోరేటప్పుడు ఆర్టీఐ దరఖాస్తులు సూటిగా, స్పష్టంగా ఉండాలని సూచించారు.

త్వరలో రవీంద్రభారతిలో నిర్వహించబోయే మెగా అవగాహన సదస్సును విజయవంతం చేయాలని సమితి ఉపాధ్యక్షులు కోడుమూరి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యాలం సర్వేశ్వరావు. ముతేబోయిన మహేందర్ లతో పాటు అన్ని జిల్లాలలోని కోఆర్డినేటర్ లు హాజరయ్యారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పురోగతిపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రుల సమీక్ష

నిర్మల్ ఏప్రిల్ 27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు.

హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవ ప్రతీక. నిర్మాణ ప్రక్రియలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో




పెట్టవద్దు. ఏ ఒక్క ఫైలు కూడా అధికారుల వద్ద వారం రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు అని స్పష్టం చేశారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే అధికారులను డిప్యుటేషన్‌పై తెచ్చుకొని పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. ప్రతి దశలోనూ పనులను ‘క్లోజ్లీ మానిటర్’ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని ( బేస్మెంట్ లెవెల్) స్తోమత లేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణం అందేలా చర్యలు తీసుకోవాలని, దశల వారీగా హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరయ్యే నిధుల ద్వారా రుణం తీర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీలు గడ్డం నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొని జిల్లాలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఇళ్ల మంజూరు, పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్.



ఖమ్మం, ఏప్రిల్ 27( ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# గ్రామాల్లో ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ కార్యక్రమాలు సంతోషకరంగా!

పాలేరు ఏప్రిల్ 27(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల పరిధిలోని పలు గ్రామాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావన దినోత్సవ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, పాలేరు మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, ఆదేశాల మేరకు, మండల పార్టీ , కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తెలంగాణ టిఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావం 26 సంవత్సరాలు పూర్తయిన ముఖ్యమైన సందర్భంగా, గ్రామం, మండలం, జిల్లా వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యమకారుల స్మృతులు గౌరవించడంతో పాటు ‘జెండా పండుగ’ జరిపి, పార్టీ ఐక్యతను ప్రదర్శించారు. ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. జిల్లా, మండల, గ్రామ ముఖ్య నాయకులు, పెద్దలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, తాజా–మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని, ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ‘జై బీఆర్ఎస్.. జై కందాళ’ నినాదాలతో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతం,రాష్ట్ర ఉద్యమ చరిత్రను గుర్తుచేసుకోవడంజరిగింది. గ్రామవాసులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని సంతోషకరంగా ఆధిపత్యం చేసుకున్నారు.



# సమయపాలన మరిచిన ఈఆర్‌ఓ సిబ్బంది

-ప్రజల ఆగ్రహ జ్వాలలు
-ఉదయం 11 దాటినా కార్యాలయం ఖాళీగా దర్శనం
-ఎండలో నిల్చోని వేచి చూస్తున్న గ్రామస్తులు

ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట పట్టణ పరిసర



ప్రాంతాల్లోని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం (ఈఆర్‌ఓ)లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం కార్యాలయం ప్రారంభ సమయం దాటిపోయినా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏండాకాలం మండుతున్న ఎండలో పొద్దునే తమ గ్రామాల నుంచి బయలుదేరి కార్యాలయానికి చేరుకున్న ప్రజలు, పనులు త్వరగా ముగించుకొని తిరిగి వెళ్లాలని భావించినా, సిబ్బంది గైర్హాజరు కారణంగా ఆశలు నీరుగారుతున్నాయి. మధ్యాహ్నం 11 గంటలు దాటినా ఒక్కొక్కరు కూడా కార్యాలయానికి రాకపోవడంతో ప్రజలు అసహనానికి గురై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వం జీతభత్యాలు ఇస్తోంది... కానీ విధుల్లో మాత్రం అలసత్వం ఎందుకు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్న చిన్న పనుల కోసం కూడా రోజంతా కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఇది గ్రామీణ ప్రజలపై అదనపు భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ఎండలో నిలబడలేక ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి. తాగునీరు, వంటి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితిలో ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే కార్యాలయాల్లో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. "సేవ కోసం వచ్చిన ప్రజలు... నిర్లక్ష్యానికి బలైపోతున్నారా?" – ఇదే ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న.

# దౌలత్ నగర్‌లో రక్తపాతం -గోడ్డలితో దాడి

## పోలీసులు ఎక్కడ? ప్రజల్లో భయం, ఆగ్రహం ఉప్పొంగింది!

( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 27, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో కత్తుల శ్రీనివాస్‌పై జరిగిన గోడ్డలి దాడి గ్రామాన్ని వణికిస్తోంది. మధ్య ఊర్లో ఇంత దారుణ ఘటన జరిగినప్పటికీ పోలీసులు ఇప్పటికీ స్పందించకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించకపోవడం, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, అధికారిక ప్రకటన లేకపోవడం ఇవి అన్నీ



పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా కూడా ఇంత నిర్లక్ష్యమా..? అని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఊర్లో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా..? అనే భయం ప్రజలను వెంటాడుతోంది. దాడులు జరుగుతున్నా, పోలీసు నిఘా లేకపోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన వారు మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి. ఈ ఘటనపై పూర్తి వివరాలు తక్షణమే వెల్లడించాలి. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. దౌలత్ నగర్ గ్రామంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలి. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని...

## భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్...

భూపాలపల్లి, ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిధి..

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఆశలతో వస్తున్నారని, వారి దరఖాస్తుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ వచ్చే సోమవారం నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రతి అధికారి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతగా పని చేయాలని సూచించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. ఆయా శాఖల వారీగా ఆ దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ - స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం
- ప్రజలు చురుకుగా పాల్గొనాలి - సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పాత్ర కీలకం



ఖమ్మం, ఏప్రిల్ 27(ప్రజా కలం న్యూస్ )

జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ, 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదుద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు. జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం ౦వ.ఛవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు. జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు. ఈ రోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్

## - బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభలో మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి

తల్లాడ ఏప్రిల్ 27 (ప్రజా కలం న్యూస్):

తెలంగాణ ఉద్యమ నేతగా, తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ప్రజలకు పదేళ్లు సుపరిపాలన అందించారని బీఆర్‌ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా తల్లాడ లో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి వి ఆర్) అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా రైతులకు వరి, మొక్కజొన్న కొనుగోలు లేకపోవడంతో వారు పడుతున్న అవస్థలు అంతా ఇంతా



కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, షేక్ కమల్, ఏలూరు రఘు, సంఘసాని శ్రీనివాసరావు, దేగల సురేష్, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

## కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి

మల్హర్, ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిధి

మలహర్ రావు మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ వద్ద సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఉద్భవించిన గులాబీ జెండా నేడు అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వంపై విరుచుకుపడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు అవినీతి పెరిగిపోయిందని, మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల అంతర్గత కలహాలు, ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలే దానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ గారిని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజల్లో బిఆర్ఎస్ పట్ల ఉన్న ఆదరణ తగ్గలేదని, కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు హరీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, రాజేశ్వరరావు, బూడిద మల్లేష్, మేనం రాకేష్, కామ బాపు, సిద్దుల ఓదెలు, గుమ్మడి రవి, సతీష్, గట్టయ్య, సత్యనారాయణ, శ్యామ్ సమ్మయ్య, శేనం నిఖిల్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు యువత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## పార్టీ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి.

ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) ఈ రోజు వర్ధన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ శాసన సభ్యులు ఆరూరి. రమేష్ ఆదేశాల మేరకు అంబేద్కర్ జంక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు



తూల్ల. కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో జరుగుతున్న అణిచివేతను గమనించిన కేసీఆర్ పార్టీ ని స్థాపించి సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు, చావు నోటిదాకా వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలలో రాష్ట్రాన్ని ముందంజలో వుంచిన కేసీఆర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మార్గం, బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్ గుజ్జ. వీరన్న, సిల్వర్ కుమారస్వామి, సింగార బోయిన. రాజశేఖర్, తుమ్మల. శ్రీధర్, బాణోత్, నవీన్, ఇల్లంద గ్రామ సర్పంచ్ బి సాంబయ్య మాజీ కౌన్సిలర్లు కోటకు రాజమణి తుమ్మల రవీందర్ పూజారగు మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు కొండెటి సంపత్ ఉండేటి సుధాకర్ పట్టణ ఎస్సీల అధ్యక్షులు అయిత ఎల్లయ్య బుచ్చి యాదగిరి మైస వీరేందర్ పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరాపై రవాణా చార్జీ హామీని నెరవేర్చాలి

- తల్లాడ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధ్యక్షులు నంబూరి మోహన్ రావు..




తల్లాడ ఏప్రిల్ 27 ప్రజా కలం న్యూస్

ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరాపై రవాణా చార్జీ హామీని తక్షణమే నెరవేర్చాలని తల్లాడ మండల ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అధ్యక్షులు నంబూరి మోహన్ రావు డిమాండ్ చేశారు. ఎరువుల దుకాణదారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం తల్లాడలో చేపట్టిన బందు సంపూర్ణంగా ముగిసింది. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరాపై రవాణా చార్జీ హామీ ఇవ్వాలని, లింక్ ప్రొడక్ట్ లేకుండా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బంద్ చేపట్టినట్లు వెల్లడించారు. బందుకు సహకరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల పుల్లారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, పెస్టిలైజర్స్ యజమానులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి



మల్హర్, ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిధి

రాష్ట్రంలోని కౌలు రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం వారికి వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కో-కన్వీనర్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌలు రైతులు అధికారిక గుర్తింపు లేక పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదంతా కష్టపడి పంట పండించినా, ప్రభుత్వానికి అమ్ముకునే హక్కు లేకపోవడం దారుణమన్నారు. చివరకు పట్టేదారు పేరున పంటను విక్రయించి, తమ కష్టార్జితం కోసం వారిని అడుక్కోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. బ్యాంకుల నుండి సాగు రుణాలు అందక, ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, అవి తీర్చలేక కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన చెందారు. 2011 భూ అధీకృత వాస్తవ సాగుదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం తక్షణమే స్పందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తద్వారా భూపాలపల్లి జిల్లాలోని సుమారు 20 వేల మంది కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో జన గణన-2027 శిక్షణ

-మూడు రోజులపాటు అధికారులకు సమగ్ర అవగాహన
-ఖచ్చితమైన డేటాతో అభివృద్ధి పథకాలకు బలం



ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో జన గణన-2027 కార్యక్రమంలో భాగంగా జన గణన అధికారులకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో జన గణన నిర్వహణ విధానం, ఇండ్ల గణన వివరాల సేకరణ, డేటా నమోదు పద్ధతులు, సర్వే సమయంలో పాటించాల్సిన మార్గదర్శకాలపై అధికారులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ, జన గణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని సక్రమంగా అమలు చేసి, జన గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, జిల్లా ట్రైనర్లు కే. వాసుధేవరెడ్డి, ఎల్. వంశీ మోహన్, సిబ్బంది, జన గణన అధికారులు పాల్గొన్నారు.

# సేవా గుణం చాటుకున్న బీజేపీ మండల అధ్యక్షుడు

-కరువుపని కూలీలకి మజ్జిగ పంపిణి.-వర్ధన్నపేట బి జె పి మండల అధ్యక్షులు ఆడుపరాజు

ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఊర చెరువులో విబి-జి రామ్ జి పథకం లో భాగంగా చెరువు పూడికతీత



పనులు చేస్తున్న వారి కి అడుప కనకయ్య జ్ఞాపకార్థం వారి మనువడు కమలాకర్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు దాదాపు 200 వందల మజ్జిగ ప్యాకెట్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్ , బీజేవైయం మండల అధ్యక్షుడు పెండోట పవన్(మహంత్), బూత్ అధ్యక్షుడు వేల్పుల కార్తీక్, సుంకరి బాబు, తాండ్ర హరీష్, లింగం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అవార్డు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అరుదైన జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకోబోతున్నారు. దేశంలోని ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. రాష్ట్రంలో పాలనను పరుగులు పెట్టిస్తూ, వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తూ ఆయన అమలు చేస్తున్న విప్లవాత్మక విధానాలకు గుర్తింపుగా ఈ పురస్కారం వరించింది. ఈ అవార్డును అందుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముంబైలో పర్యటించనున్నారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి విధానాలను పక్కాగా అమలు చేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు చూపుతున్న చొరవను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రానికి సుమారు రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకురావడంలో ఆయన సఫలీకృతం కావడం ఈ అవార్డు ఎంపికలో కీలక పాత్ర పోషించింది.

పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేయడం, టెక్నాలజీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటి భవిష్యత్ రంగాల్లో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే ఆయన లక్ష్యాన్ని జ్యూరీ కొనియాడింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలబెట్టిన అనుభవాన్ని ప్రస్తుత నవ్యాంధ్ర నిర్మాణంలోనూ చంద్రబాబు ప్రదర్శిస్తున్నారని పేర్కొంది.

# జూన్ నాటికి పోలవరం జలాలు

కాకినాడ : ఉత్తరాంధ్ర జిల్లాల సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చడంలో గోదావరి జలాలు అత్యంత కీలకమని, ఈ నీటిని తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. జూన్ నాటికి మొదటి దశ పనులను పూర్తి చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలను తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా అక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి ఈరోజు స్వయంగా పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల సమీపంలో నేషనల్ హైవే క్రాసింగ్ వద్ద జరుగుతున్న వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆయన, అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనుల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఏజెన్సీలను హెచ్చరించారు. ముఖ్యంగా హైవే క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజలపై కక్ష గట్టి పనులను ప్రీ-క్లోజర్ చేసిందని, కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గించి ప్రాంతీయ ప్రయోజనాలకు గండికొట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును, రెండో ప్రాధాన్యతగా ఈ ఎడమ కాలువను సందర్శించారని గుర్తుచేశారు.ప్రస్తుతం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి పనులను పరుగులు పెట్టిస్తున్నామని, ఇప్పటివరకు 76 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం వల్ల 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే మరో 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టుకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మందికి శాశ్వతంగా తాగునీటి సమస్య తీరుతుందన్నారు. అలాగే పాయకరావుపేట ఎగువన ఉన్న 98 ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాలకు నీరందుతుందని పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఆరోగ్య శిబిరం

హైదరాబాద్ : జర్నలిస్టుల ఆరోగ్యం, సంక్షేమ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. హైదరాబాద్ బేగంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్ లో నిర్వహించిన మెగా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడికి లోనవుతుంటారని , వారి కోసం ప్రత్యేకంగా ఇలాంటి సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడం విశేషమన్నారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రభుత్వంప్రజల మధ్య వారధిగా నిలుస్తున్నారని, కష్టసాధ్యమైన పరిస్థితుల్లో పనిచేసే మీడియా ప్రతినిధుల ఆరోగ్యం కాపాడటం అత్యవసరమని ఆమె అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. హైదరాబాద్ జిల్లాలో 94 మంది జర్నలిస్టులకు ?94 లక్షలు ఆర్థిక సహాయం, 17 మందికి అనారోగ్య సహాయం అందించామని చెప్పారు. అలాగే జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీ పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం, వేలాది ఆరోగ్య కార్డుల జారీ, ఉచిత బస్సు పాసులు వంటి పథకాలు అమలులో ఉన్నాయని వెల్లడించారు.

# చేనేత కళలను ప్రోత్సహించాలి

హైదరాబాద్ : చేనేత కళలను ప్రోత్సహించాలని పద్మశ్రీ డాక్టర్ పద్మజారెడ్డి అన్నారు. శ్రీనగర్కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్పో పేరిట ఏర్పాటు చేసిన చేనేత వస్త్రప్రదర్శనను ఆమె ప్రారంభించారు. వస్త్ర ప్రదర్శనలోని వస్త్రాలను తిలకించి చేనేతకారులను అభినందించారు. దేశంలో ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ వస్త్రాలను సుమారు 80 స్టాళ్లల్లో ప్రదర్శిస్తున్నారని నిర్వాహకులు జయేషుప్తా చెప్పారు. ఈనెల 28వ తేదీ వరకు ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# చిలకలగూడలో కూల్చివేతలు

సికింద్రాబాద్ : చిలకలగూడ నుండి వారసిగూడ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. రహదారుల కు ఇరువైపులా ఫుట్ పాత్ లను ఆక్రమించి వాహనదారులు పాదచారులకు ఇబ్బందిగా మారిన తరుణంలో వ్యాపార సముదాయాలను జెసిబి సహాయంతో అక్కడి నుండి తొలగించి వాహనదారులకు పాదచారులకు ఇబ్బందులు లేకుండా చేసినట్లు తెలిపారు. చిలకలగూడ నుండి వారాసిగూడ వరకు రహదారికి ఇరువైపులా విస్తరించిన అక్రమ వ్యాపార సముదాయాలపై ఉక్కుపాదం మోపారు. ప్రజా అవసరాల దృష్ట్యా ఈ చర్యలను చేపట్టినట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కూడా వెసులుబాటు కలిగినట్లు జిహెచ్ఎంసి ట్రాఫిక్ అధికారులు తెలిపారు.పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన షెడ్లు, తాత్కాలిక దుకాణాలు, నిర్మాణ సామగ్రిని జేసీబీల సహాయంతో క్లియర్ చేశారు. ట్రాఫిక్ సమస్యలు పెరగడంతో పాటు ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి రావడంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# అదుపుతప్పి డ్రైనేజీలోకి దూసుకెళ్లిన కారు

తాడేపల్లి : గుంటూరు జిల్లా తాడేపల్లిలోని భరతమాత సెంటర్ వద్ద శనివారం తెల్లవారుజామున ఓ కారు ప్రమాదానికి గురైంది. వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీ కాల్వలోకి దూసుకుపోయింది. ఈ ఘటన ఈరోజు ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.ప్రమాద సమయంలో కారులో ఉన్న ఎయిర్ బ్యాగులు (ఎయిర్ బెలూన్లు) వెంటనే తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. కాగా, సదరు కారు పోలీస్ శాఖకు చెందినదిగా స్థానికులు చర్చించుకుంటున్నారు.

# పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- బిఆర్ఎస్ పార్టీ పతాకన్ని ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు**

( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 27, ప్రజాకలం ప్రతినిధి.

వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం చౌరస్తాలో 26వ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు సాగిన ప్రస్థానం ఎంతో సవాళ్లతో కూడుకున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కే. చంద్రశేఖర్ రావు ప్రారంభించిన ఈ ఉద్యమం మొదట్లో అనేక అడ్డంకులు, నిరసనలు, రాజకీయ ఒత్తిడులు ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల అచంచలమైన సంకల్పంతో ముందుకు సాగిందని తెలిపారు. తెలంగాణ కోసం జరిగిన దీర్ఘకాల పోరాటంలో ఎన్నో త్యాగాలు, నిరాహార దీక్షలు, ప్రజా ఉద్యమాలు చోటుచేసుకున్నాయని, ఈ సమిష్టి కృషి ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని వివరించారు. ఆ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ బిఆర్ఎస్ పార్టీ నేడు ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగి, ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలిపాయని తెలిపారు. రైతులకు, మహిళలకు, యువతకు, బలహీన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు నడిపినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే, ఇప్పటికే ప్రారంభించిన సంక్షేమ పథకాలు మరింత బలోపేతం కావాలంటే బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అత్యంత అవసరమని



ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి బిఆర్ఎస్ కే ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏయంసీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏయంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, సర్పంచులు చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, డెక్క సునీత కుమారస్వామి, ఎలికట్టే కృష్ణవేణి వేణు, రాయబారపు వివేక్, మాజీ సర్పంచులు గొనె సంపత్, అమడగని రాజు యాదవ్, జనార్దన్ రెడ్డి, బొట్ల కిష్టయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్నమాధవరావు, జులపెల్లి దేవేందర్ రావు, బొట్ల మధు, రంగు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, యం.డి ముస్తఫా అలీ, భూక్యా వీరన్న, తిరుపతి, వార్డు సభ్యులు చిన్నపెల్లి విజయ, దొమ్మటి రాజు, చిరుత విజయ్, ఇస్లావత్ హరీష్, మాజీ వార్డు కాంటెమ్ ఏకాంతం, మండల నాయకులు, బొట్ల భాస్కర్, చిన్నపాక శ్రీకాంత్, పిట్టల రాజు, పసుల శ్రీను, దాసరి రాజు, సరయ్య, వీరచారి, సురేష్, సోషల్ మీడియా నాయకులు దబ్బేట నరేష్, చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ అసెంబ్లీ సమావేశాలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలను రాబోయే 10 రోజుల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. అమరావతి వేదికగా జరిగిన టెలి కాన్ఫరెన్స్‌లో కూటమిపార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్ర ప్రయోజనాలతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దానిపై ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై చర్చలు నిర్వహించే అవకాశం ఉంది.మహిళా బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ మినహా మిగిలిన అన్ని పక్షాలు సానుకూలత వ్యక్తం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం, విపక్షాలు చేసిన ద్రోహంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం, కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఇందులో టీడీపీ తరఫున రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ తరఫున పీవీఎన్ మాధవ్, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కార్యక్రమాలను రూపొందించనున్నారు.

# ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో భారత్ 'సెకండ్'..

## సిప్రి నివేదికలో సంచలన విషయాలు..

హైదరాబాద్ : రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' నినాదంతో మనం స్వదేశీ తయారీకి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) వెల్లడించిన గణాంకాలు చేదు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యుద్ధ సామగ్రి దిగుమతుల్లో ఉక్రెయిన్ అగ్రస్థానంలో ఉండగా, శాంతి సమయాల్లోనూ భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా నిలవడం గమనార్హం. అంతర్జాతీయ ఆయుధ మార్కెట్లో భారతదేశం తన ఉనికిని చాటుతోంది. సిప్రి నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం ఆయుధ దిగుమతుల్లో భారత్ వాటా 8.2 శాతంగా ఉంది. 9.7 శాతంతో ఉక్రెయిన్ మొదటి స్థానంలో ఉంది. అయితే, ఉక్రెయిన్ ప్రస్తుతం తీవ్రమైన యుద్ధంలో ఉంది కాబట్టి ఆ స్థాయిలో దిగుమతులు చేసుకోవడం సహజం. కానీ, భారత్ ఎటువంటి ప్రత్యక్ష యుద్ధంలో లేనప్పటికీ సౌదీ అరేబియా (6.8%), ఖతార్ (6.4%) వంటి సంపన్న అరబ్ దేశాలను మించి ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. పాకిస్తాన్ (4.2%), జపాన్ (3.9%) వంటి దేశాలు మనకంటే వెనుకబడి ఉన్నాయి. భారత్ తన రక్షణ వ్యవస్థను ఆధునీకరించుకునేందుకు భారీగా ఖర్చు చేస్తోంది. చైనా, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాలతో ఉన్న ఉద్రిక్తతల దృష్ట్యా భారత సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. ముఖ్యంగా అత్యాధునిక యుద్ధ విమానాలు, క్షిపణి రక్షణ వ్యవస్థలు, జలాంతర్గాముల కోసం మనం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. భారత సాయుధ దళాల వద్ద ఉన్న పాత తరం సోవియట్ కాలపు ఆయుధాలను మార్చి, వాటి స్థానంలో అత్యాధునిక టెక్నాలజీని తీసుకురావడమే దిగుమతులకు ప్రధాన కారణం. భారత్‌కు



ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాపై ఆధారపడటం తగ్గించిన భారత్ ఫ్రాన్స్, అమెరికా, ఇజ్రాయెల్ వైపు మొగ్గు చూపుతోంది. ఫ్రాన్స్ నుంచి వచ్చిన 'రాఫెల్' విమానాలు, అమెరికా నుంచి వస్తున్న ఎంక్యూ-9బీ డ్రోన్లు ఈ దిగుమతుల్లో సింహభాగాన్ని ఆక్రమిస్తున్నాయి. కేంద్రం రక్షణ రంగంలో దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. బ్రహ్మోస్ క్షిపణులు, తేజస్ విమానాల ద్వారా భారత్ ఇప్పుడు ఆయుధాలను విదేశాలకు అమ్ముతోంది. టాటా, అదానీ, ఎల్అండ్‌టీ వంటి సంస్థలు రక్షణ ఉత్పత్తుల తయారీలో కీలకంగా మారాయి. అయినప్పటికీ, ఇంజిన్ తయారీ, అత్యాధునిక రాడార్ టెక్నాలజీ వంటి కీలక విభాగాల్లో మనం కొంత వెనుకబడే ఉన్నామని చెప్పక తప్పడం లేదు. ఆయుధ దిగుమతుల్లో రెండో స్థానంలో ఉండడం మన రక్షణ వ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నప్పటికీ, ఆర్థికంగా భారీ భారం. ఆయుధాల కోసం వేల కోట్లు విదేశాలకు చెల్లించడం కంటే, ఆ సొమ్మును స్వదేశీ పరిశోధనకు వెచ్చిస్తే భవిష్యత్తులో మనం దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారే అవకాశం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్, ఆయుధాల కోసం మరొక దేశంపై ఆధారపడకుండా ఉన్నప్పుడే నిజమైన రక్షణ శక్తిగా అవతరిస్తుంది.

# సీబీఎస్సీలో సైన్స్ బెటర్ మెంట్ కే ఎక్కువ

హైదరాబాద్ : మే 15 నుంచి 21 వరకు జరగనున్న సీబీఎస్సీ సెకండ్ బోర్డు పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల కోసం మొత్తం 6,68,854 మంది రెగ్యులర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా 4.74 లక్షల మంది విద్యార్థులు కేవలం సైన్స్ సబ్జెక్టులోనే మార్కుల ఇంప్రూవ్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సీబీఎస్సీ వెల్లడించింది. ఇక వీరిలో 5,25,655 మంది ఇంప్రూవ్‌మెంట్ కేటగిరీకి, 85,285 మంది కంపార్ట్‌మెంట్ కేటగిరీ కింద, 57,914 మంది కంపార్ట్‌మెంట్ ఉ ఇంప్రూవ్‌మెంట్ రెండు కేటగిరీల కింద దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో బాలురు 4,02,643 మంది, బాలికలు 2,66,209 మంది ఉన్నారు.కాగా అబాఇ 2026 నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షల కోసం రెండు-ఎడిషన్ల విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రధాన పరీక్షలకు హాజరు కావల్సి ఉంటుంది. అయితే సెకండ్ బోర్డు పరీక్షలకు కంపార్ట్‌మెంట్ కేటగిరీలో ఉన్నవారికి, మెరుగుదల కోరుకునే వారికి మాత్రమే అవకాశం ఉంటుంది. రెండు పరీక్షలలోనూ వచ్చిన అత్యుత్తమ మార్కులను బోర్డు జారీ చేసే మార్క్ షీట్-కమ్-సర్టిఫికేట్‌లో పరిగణనలోకి తీసుకుని విద్యార్థులకు అందిస్తారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) తెలిపిన ప్రకారం.. సెకండ్ బోర్డు పరీక్షలు 2026 మే 15వ తేదీ నుండి ప్రారంభమై, 2026 మే 21వ తేదీ వరకు జరుగుతాయి. పరీక్షల తేదీల షెడ్యూల్‌ను ఇప్పటికే బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజెస్‌లలో ఏవైనా మూడు సబ్జెక్టుల్లో ఇంప్రూవ్‌మెంట్ రాసే అవకాశాన్ని బోర్డు కల్పించింది. ఇక రెండో విడత ఫలితాలు జూన్ నెలాఖరు నాటికి విడుదలవనున్నాయి.

# కాంట్రాక్టులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ను కలిసిన కాంట్రాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్**

ఏప్రిల్ 27, ప్రజాకలం ప్రతినిధి, హనుమకొండ సోమవారం వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్ కి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కాంట్రాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ కలెక్టర్ తో మాట్లాడుతూ, కాంట్రాక్టులో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. ప్రస్తుతం వీరికి కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ ప్రభుత్వ కాంట్రాక్టర్లు వారికి సరైన అవకాశాలు కల్పించడం లేదు. కాంట్రాక్టర్ల అసోసియేషన్ వారి డిమాండ్లు ఒక కోటి నుండి 17 కోట్ల వరకు పనులను స్థానిక కాంట్రాక్టర్లకే కేటాయించాలి. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల కాంట్రాక్టర్లకు ప్రత్యేక వాట కల్పించాలి. చిన్న, మధ్యతరగతి కాంట్రాక్టర్లకు ఎంఎస్ఎంఈ ప్రోత్సాహాలు ఇవ్వాలి. ఈఎండి, సెక్యూలారిటీ డిపాజిట్ ఎస్టి నిబంధనలను సడలించాలి. స్థానిక కాంట్రాక్టర్లకు బ్యాంకు రుణాలు సులభతరం చేయాలి. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలి. పెద్ద కాంట్రాక్టర్ ను చిన్న భాగాలుగా విభజించి స్థానికులకు అవకాశం కల్పించాలి. ప్రభుత్వ పనుల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ కాంటాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నారాయణ రావు, ఒంటేరు చక్రి, బొల్లె మధుకర్, వేల్పుల రవి, కొగిలాకిరణ్, తెల్లూరి సురేష్, దుడెలా సిద్దు, సుశ్రుత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో పోలీసుల విస్తృత వాహన తనిఖీ నిర్వహించిన కొయ్యురు ఎస్ఐ 2 వైనాల రజన్ కుమార్



మల్హర్, ఏప్రిల్ 27 ప్రజాకలం ప్రతినిధిమల్హర్ మండలం తాడిచెర్లలో కొయ్యూర్ ఎస్ఐ రజన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా వాహన తనిఖీలు జరిగాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, శాంతిభద్రతల కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఎస్సార్ నగర్ లో కూల్చివేతలు

హైదరాబాద్ : హైకోర్టు ఆదేశాల మేరకు ఫుట్ పాత్ ఆక్రమణలపై జి హెచ్ ఎం సి అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఎస్సార్ నగర్, బికే గూడ ప్రాంతాల్లో అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై జిహెచ్ఎంసి అధికారుల ఉక్కుపాదం మోపారు. హైకోర్టు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి బి కె గూడ చౌరస్తా వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు.

# మే 25 నుంచే వానలు

హైదరాబాద్ : ఈ సామి మార్చి మొదటి నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, భారత దేశంలోని చాలా ప్రాంతాలు తీవ్రమైన ఎండలతో జనాలు అల్లాడిపోతున్నాయి. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 43-44 డిగ్రీలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ ఎండలు మరింత ముదిరే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలోనే దేశ ప్రజలకు మరో చల్లని శుభవార్త కూడా చెప్పింది. గతంతో పోల్చుకుంటే ఈసారి నైరుతి రుతువపనాలు ముందే దేశాన్ని చేరుకుంటాయిన తెలిపింది.యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం-రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్స్ అంచనాల ప్రకారం, ఈసారి నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే పలకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మే చివరి నాటికే దక్షిణ భారతదేశంలో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. మే 18 నుండి 25 మధ్య నైరుతి రుతుపవనాలు అండమాన్ మరియు నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో సాధారణం కంటే 30 నుండి 60 మి.మీ ఎక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయిని స్పష్టం చేశాయి.ఇక మే 25 నుండి జూన్ 1 మధ్య ఈ రుతుపవనాలు పశ్చిమ దిశగా కదిలి కేరళ తీరాన్ని, తమిళనాడులోని దక్షిణ జిల్లాలను తాకవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాల ప్రభావంతో అండమాన్ ఉత్తర ప్రాంతంలో ఒక ఉష్ణమండల వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉందని.. దీని కారణంగా రుతుపవనాలు మరింత వేగంగా ముందుకు కదులుతాయని స్పష్టం చేసింది.గతేడాదిలో కూడా రుతుపవనాలు అంచనా వేసిన దానికంటే ముందే కేరళ తీరాన్ని తాకాయి.

# అజార్, కోదండరామ్ లకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాజీ టీమిండియా క్రికెటర్ అజారుద్దీన్, ఎం. కోదండరాం ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో అజారుద్దీన్, కోదండరాం ఇద్దరూ మండలికి వెళ్లడం ఖరారైంది. గత ఏడాది ఆగస్ట్ 30న ఈ ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించాలని తెలంగాణ కేబినెట్ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపింది. అయితే అప్పటి నుంచి ఈ ఫైల్ పెండింగ్‌లోనే ఉంది.ఇప్పుడు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరిస్థితి మారింది. ముఖ్యంగా అజారుద్దీన్ మంత్రి పదవి.. ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపైనే ఆధారపడి ఉండటంతో తాజా నిర్ణయంతో ఆయన మంత్రిగా కొనసాగడం స్పష్టమైంది.

**స్వయంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**తెలంగాణ కేబినెట్‌లో మంత్రిగా ఉన్న అజారుద్దీన్.. పదవిలో కొనసాగాలంటే ఏప్రిల్ 30 లోపు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వడం తప్పనిసరి.. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వారు ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యత్వం పొందాల్సి ఉంది.. ఒకవేళ ఏప్రిల్ 30 లోపు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోతే అజారుద్దీన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఇంతకాలం గవర్నర్ కోటాలో పెండింగ్ లో ఉన్న అజారుద్దీన్, కోదండరాం పేర్లను పరిశీలించాలని.. గ్రీన్ సిగ్నన్ ఇవ్వాలని.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి సుధీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే.. వారి అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదించారు.

# సెక్యూరిటీ గార్డ్ పై దాడి..తీవ్ర గాయాలు

హైదరాబాద్ : గచ్చిబౌలి నాన్నక్ రామ్ గూడ లో డీజే ఆపరేటర్ ప్రతాప్ రెడ్డి హంగామా చేసాడు. కారు పార్క్ చేయకూడదు అని చెప్పడంతో బ్యాంక్ సెక్యూరిటీ పై దాడి చేసాడు. శంగా కుడి చేతితో ఎల్బో పంచ్ ఇచ్చాడు. ఎల్బో పంచ్ దెబ్బకు సెక్యూరిటీ గార్డ్ ఘన్సం కుమార్ సదా కింద పడిపోయాడు. అడ్డుకోవడానికి వచ్చిన బ్యాంక్ సిబ్బంది పై దాడికి యత్నం చేసాడు. దాడి దృశ్యాలు సీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడి భార్య రేఖ దేవి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. దాంతో 118(1) యాక్ట్ కింద కేసు నమోదు చేసారు.



## సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి అధికారులు నిబద్ధతతో పని చేయాలి.

### - కలెక్టర్ ప్రతీక్ జైన్.

### - నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 27 ( ప్రజా కలం): సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి , ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 27.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తోందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. మండల పరిధిలో మొత్తం 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాసంగి సీజన్‌లో పండించిన వరి ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దన్నారు. పంట కోసిన వెంటనే పొలాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అధికారులు ధాన్యం తూకం వేస్తున్న సమయంలో ఒక బస్తాకు 41 కిలోలకే పరిమితం కావాలని, అధిక తూకం వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,389, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,369 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. అలాగే సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, కాంగ్రెస్ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు శశికాంత్, సీసీ కుమారస్వామి, ఏఈఓ స్వర్ణలత, ఏఎంసీ డైరెక్టర్ యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇప్ప మల్లేశం, వివోఏ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక గులాబీ జెండా-ముద్దం నర్సింహా యాదవ్

కంటోన్మెంట్: ఏప్రిల్ 27: ప్రజా కలం ప్రతినిధి

ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్, హస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఎగర వేశారు. గులాబీ జెండా స్వరాష్ట్ర కాంక్ష కోసం పుట్టిన జెండా,పోరాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత గులాబీ పార్టీదేనని కొనియాడారు.తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక ఐనా ఈ జెండా నీడన ప్రతి కార్యకర్త గర్వంగా పని చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్,గడ్డం నర్సింగ్ రావు,ఖదీర్ బాయ్,సర్వర్ బాయ్, సంతోషి,దుర్గ, రోజా,సునంద,కమల దేవి,పద్మ,కవిత, మక్కల సత్యనారాయణ,ఐలేష్,పిట్ల రాజు,మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్,పోచయ్య,వెంకటేష్,కృష్ణారెడ్డి, సంపత్, స్వామి, రాజేష్, సుందర్, సాయిల్ అన్న, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17 వ వార్డులో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలు

గజ్వేల్:27 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మున్సిపల్ లోని 17వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్ కార్ పద్మ భాయ్ నర్సింగ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఎగరేశారు.అనంతరం నాయకులు,కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకుంటూ అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన కీలక పాత్రను,పదేళ్ల ప్రభుత్వంలో సాధించిన అభివృద్ధిని గుర్తు



చేసుకున్నారు. మాట్లాడుతూ,26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించినది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు.అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి శంకర్,తాళ్ల నాగరాజు,ఐల వేణు, హనుమంత్ రెడ్డి,ఎర్రవాడ బాలకృష్ణ, ఎండీ కరీం,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉప్పల సతీష్,ఐల శ్రీనివాస్,మల్లారెడ్డి నరసింహారెడ్డి,శ్యామల, ప్రవీణ్,శివ, ప్రశాంత్,గుంటుకు నర్సింలు మేర వేణు తలకొక్కుల పద్మ,సయీద్,రాజు చంద్రం వార్డు ప్రజలు పాల్గొన్నారు



## గజ్వేల్‌లో ఎయిర్‌టెల్ నూతన స్టోర్ ప్రారంభం

### - ఎయిర్టెల్ స్టోర్ వారు ఖాతాదారుల మనలను పొందాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్

గజ్వేల్:27 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం, పరిసర ప్రాంత ప్రజలకు ఎయిర్‌టెల్ సంస్థ శుభవార్త అందించింది.గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద నూతనంగా ఎయిర్‌టెల్ స్టోర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి స్టోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, వ్యాపారానికి అనుకూలమైన కేంద్రమని, ఎయిర్టెల్ స్టోర్ వారికి,అభినందనలు తెలుపుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు అనంతరం ఎయిర్ టెల్ స్టోర్ నిర్వాహకులు గంగిశెట్టి ప్రవీణ్ మాట్లాడుతూ వినియోగదారులకు మరింత చేరువగా ఉండి వేగవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.కొత్త ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ మరియు పోస్ట్‌పెయిడ్ సిమ్ కార్డులు, ఇతర నెట్‌వర్క్‌ల నుండి ఎయిర్‌టెల్‌లోకి మారే సదుపాయం (ఏం ఎన్ ఎన్ పి) ఉందని,ఎయిర్‌టెల్ వైఫై కనెక్షన్స్, హై-స్పీడ్ ఫైబర్ ప్లస్,మరియు అత్యాధునిక ఎయిర్‌టెల్ ఎయిర్ ఫైబర్ కనెక్షన్‌లు ఇక్కడ అందుబాటులో ఉంటాయని తెలిపారు.అలాగే ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా నగదు జమ,విత్‌డ్రా వంటి సేవలను పొందవచ్చని వెల్లడించారు.ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ లేదా ఇతర సేవలపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా నేరుగా స్టోర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రవీణ్ కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సీనియర్ నాయకుడు గుంటుకు శ్రీనివాస్,శ్రావణ్,ఆర్యవైశ్య నాయకులు బిక్షపతి,దుబకుంట లక్ష్మణ్,ఎయిర్టెల్ స్టోర్ యజమాన్యం,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో చెత్త సేకరణ ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు

### - కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి

గజ్వేల్ :27 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

చెత్త సేకరణపై రాజకీయాలు చేయొద్దని, ప్రవేట్ వాహనాలను ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేపడితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి అన్నారు.సోమవారం గజ్వేల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్ లు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణపై రాజకీయాలు చేయొద్దని,ప్రైవేటు వాహనాలలో చెత్త సేకరణ వద్దు - మున్సిపల్ ద్వారానే చెత్త సేకరణ ముద్దు అనే నినాదంతో మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణను చెత్త రాజకీయాలకి పాల్పడవద్దని,మున్సిపల్ ఏర్పడిన తర్వాత గడిచిన మూడు నెలల కాలంలోనే చెత్త సేకరణ చెత్త బండ్లను ప్రైవేటీకరణ చేయడం పద్ధతి సరైనది కాదని,మున్సిపల్ ప్రజల నుండి నల్ల బిల్లుల ద్వారా ఇంటి పన్నుల మున్సిపల్ కమిషనర్ కు డబ్బులను చెల్లించడం జరుగుతుంది అని,ప్రవేట్ వాహనాలను ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేపడితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,ప్రవేట్ చెత్త సేకరణ బండ్లను మున్సిపల్ లో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్స్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,నక్క సంతోషి రాములు గౌడ్,రమేష్ ఉపేందర్ రెడ్డి నరసింహారెడ్డి నాయకులు షరీఫ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

## రెండవ వార్డు లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గజ్వేల్ :27 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో బీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.సోమవారం రెండవ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల నరేష్ గౌడ్,వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండాను పండుగను ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి,రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టిందని అయన అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్కే శ్రీనివాస్, కాసిం,సిరాజ్, షాదుల్, ఖాజా,కృష్ణ, హాజీరా,మురళి నర్సింలు, రెండో వార్డ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






## సంగారెడ్డి జిల్లాలో నేరాలు ఘోరాలపై అవగాహన..

### -ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా...

### హత్నూర, మల్కాపూర్ గ్రామాల్లో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ..

### -మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై గ్రామస్థులకు చైతన్యం కల్పించిన షీ టీమ్స్..

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం) : ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో హత్నూర, కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్ బృందాలు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా పితృస్వామ్య వ్యవస్థ, లింగ వివక్ష, మహిళలపై హింస, సైబర్ నేరాలు వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంప్రదించాల్సిన విధానం గురించి కూడా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు 100, 112, 1930, 1098 మరియు సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772 గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర గ్రామంలో సుమారు 80 మంది, మల్కాపూర్ గ్రామంలో సుమారు 160 మంది గ్రామస్థులు పాల్గొనగా షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది మహిళల భద్రత, బాలల రక్షణపై ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.



# ఎల్ ఆర్ఎస్ క్లియరెన్స్ ఇవ్వకుండా పంచాయతీ అధికారుల అలసత్వం.

## - లబ్ధిదారులకు ప్రోసీడింగులు ఇవ్వని అధికారులు.

## - పంచాయితి అధికారుల నిర్లక్ష్యంతో ఎల్ఆర్ఎస్ ఫైల్స్ ఎక్కడ...?

**సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం):**

సంగారెడ్డి జిల్లాలో అనాధికార లే అవుట్లను రెగ్యులరైజ్ చేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకానికి శ్రీకారం చుట్టింది. మొదట్లో కొద్దిపాటి ఫలితాలు మాత్రమే వచ్చినా .. 2020లో నూతన జీవో ద్వారా ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను మరింతగా వేగవంతం చేసింది. లబ్ధిదారుల నుంచి ఫీజులు వసూలు చేసినా నేటికీ ప్రొసీడింగ్ పత్రాలను ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. తమకు ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫైల్స్ మా వద్ద లేవంటూ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకొని.. చేతులెత్తేయడంతో 'ఎల్ ఆర్ ఎస్ ఫైల్స్ ఎక్కడ, అంటూ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి లో 75, అలియాబాద్ లో 9, మునిపల్లి మండలంలోని లింగంపల్లిలో 2, మేల సంఘంలో 2, కంకల్ లో 8, వట్టిపల్లి మండలంలోని దేవనూరులో 2, సాయి పేటలో 3, గొర్రెకల్లో 68, వట్ పల్లి లో 41, సదాశివపేట మండలంలోని నంది కంది లో 30, ఇశ్రాతాబాద్ లో 9, చందాపూర్ లో 6, కోల్కూర్లో 8, ఎంకే పల్లి లో 31, పెద్దాపూర్ లో 36, వెల్టూర్లో 19 చొప్పున జిల్లాలో మొత్తంగా




349 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ 349 ఫైల్స్ ను గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఎల్ 2 వరకు క్లియర్ చేసి.. ఎల్ 3 కోసం ఫైల్ సిద్ధం చేసినా సంబంధిత ఉన్నతాధికారి వద్దకు ఇప్పటి వరకు కింది స్థాయి అధికారులు పంపించలేదంటే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. లబ్ధిదారుల నుంచి ఫీజులు వసూలు చేసినా ... ఏడాదికాలంగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ కొంత మంది అధికారులు తిప్పించుకుంటున్నారని పలువురు వపోయారు. మీ ఫైల్ రెడీ చేసి పై అధికారులకు పంపించామని.. పైకి వెళితే మా వద్దకు రాలేదని ఒకరిపై ఒకరు చెప్పుకోవడం గమనార్హం. గతంలో ఉన్న కలెక్టర్ ఫైళ్లను చక చక క్లియర్ చేసినా.. గత కొన్ని నెలల నుంచి ఎల్ఆర్ఎస్ ఫైల్స్ క్లియర్ కావడం లేదని తెలుస్తోంది.

అధికారుల అలసత్వం.. ప్రభుత్వానికి మచ్చగా మారుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్లియర్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

# స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జెండా

### ఎన్నో అవమానాలు భరించి,కుట్రలను ఛేధించి తెలంగాణ ప్రజలందరినీ ఒక్కతాటీ మీదకి తెచ్చి స్వరాష్ట్రాన్ని సాధించిన జెండా..మన గులాబీ జెండా

పటాన్ చేరు ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రతినిధి



పటాన్ చేరు అమీన్పూర్ భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ ఆలయం ఎదురుగా చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్,బిజిలి రాజు, బోయిని బాలమని బాలరాజు, నవనీత జగదీశ్వర్ ,మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌటకురి బాలరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్ల మాధవ్ రెడ్డి సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, కాటా రాజు గౌడ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి,తలారి యాదగిరి,నల్ల మాధవ్ రెడ్డి, కొండకళ్ళ శ్రీనివాస్,చంద్ర శేఖర్,లింగం గౌడ్,చౌటకురి నరసింహ రెడ్డి ,నల్ల గోవర్ధన్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, జ్ఞానేశ్వర్,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 27.

సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఫాక్, ఏపిఎం, మార్కెటింగ్, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 419 కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కేంద్రంలో టెంట్లు, కుండల్లో తాగునీరు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తప్పనిసరిగా తాలు తీసిన తరువాతే గన్నీల్లో నింపి రేపటి లోగా




లోడ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్ పనుల కోసం హమాలీలు, లారీలు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం రావడానికి సమయం పడుతుందని, కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించకుండా వెంటనే ప్రారంభిస్తే రైతులు త్వరగా ధాన్యం తీసుకువస్తారని సూచించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను మండల, జిల్లా అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిసిఓ వరలక్ష్మి, డిఏఓ స్వరూపరాణి, డిఎం మార్కెటింగ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు

# కొత్త కార్యవర్గాల ఎన్నికలు.

**-సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**

**- మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశం లో స్పష్టం చేసిన ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.**

**సమావేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి , ఎంపి సురేష్ షెట్కార్, మెదక్, జహీరాబాద్ ఇంచార్జి లు ప్రీతం, అజ్మతుల్లా లు**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27( ప్రజా కలం):

ఇకపై కాంగ్రెస్ పార్టీ కి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కార్యవర్గాలు ఏర్పాటు కానున్నాయి. సోమవారం గాంధీ భవన్ లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా



జగ్గారెడ్డి తెలియజేశారు. సోమవారం నాడు గాంధీ భవన్ లో జహీరాబాద్ , మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి లు, డిసిసి అధ్యక్షు లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్, ఇంఛార్జ్ లు ప్రీతం, అహ్మతుల్లా లు పాల్గొన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ నుండి మొదలు కొని మూడు సంవత్సరాలు పూర్తి అయిన ప్రతీ ఒక్క గ్రామస్థాయి, మండల స్థాయి, బ్లాక్ స్థాయి అధ్యక్షులను మార్చాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ఆ మేరకు ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లో సమావేశాలు నిర్వహించి కార్యవర్గాలు ఎన్నుకుని పిసిసి కి పంపాలని ఆమె తెలిపారు. ఇప్పుడు ఎన్నుకోబోయే కమిటీ వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు పనిచేస్తుందని అన్నారు. అందుకే కార్యవర్గ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , కష్టపడే కార్యకర్తల కు ప్రాధాన్యం కల్పించాలని ఆమె కోరారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

# సంగారెడ్డి జిల్లా లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### బీఆర్ఎస్ శ్రేణులు తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా కలం):

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్టీ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం పట్టణ కార్యదర్శి నర్సింలు పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. తదుపరి కంది లోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా. శ్రీహరి, వేణుగోపాల స్వామి, మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు, చక్రపాణి, విఠల్, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మైనార్టీ టౌన్ అధ్యక్షులు అంజద్, అజీమ్, మాజీ కౌన్సిలర్లు విఠల్ రెడ్డి, విష్ణువర్ధన్, నర్సింలు, బత్తుల శ్రీనివాస్, లాడే బాలు, యువ నాయకులు శ్రవణ్ రెడ్డి, వజిత్, చింటూ, అఖిల్,మాజీ సర్పంచ్‌లు మాణిక్ ప్రభు, రుక్మొదిన్, శంకర్ గౌడ్, నరసింహ గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌతం, దిలీప్, నరసింహ రాజు, అనిల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ ఇంజనీరింగ్ లో ఆకుల విశాల్ కు పీహెచ్.డీ.

పటాన్ చేరు ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రతినిధి

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఆకుల విశాల్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సుస్థిర పదార్థంగా అల్ప కార్బన్ కాంక్రీటుపై ప్రయోగాత్మక పరిశోధనలు' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేపూరి సోమవారం విడుదల చేసిన



ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యావరణ సుస్థిరతతో సమతుల్యం చేయాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ అధ్యయనం తెలియజేస్తుందన్నారు డాక్టర్ విశాల్ పరిశోధన, కొబ్బరి చిప్ప ఆధారిత తేలికపాటి కాంక్రీట్, బాసిల్లస్ సబ్టిలిస్ ఉపయోగించి బ్యాక్టీరియాతో స్వయంగా మరమ్మతు చేసుకునే కాంక్రీటు వంటి వినూత్న పద్ధతుల ద్వారా తక్కువ కార్బన్ ఉద్గారాలు గల, మన్నికైన కాంక్రీటును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారు ఈ పరిశోధన ఫలితాలు మెరుగైన బలం, మన్నిక, పగుళ్లను తట్టుకునే సామర్థ్యం, అలాగే పర్యావరణ ప్రభావం తగ్గడం వంటి అంశాలను ప్రదర్శిస్తున్నాయన్నారు. కాంక్రీట్ నిర్మాణాల దీర్ఘాయువు, సుస్థిరతను పెంపొందించడానికి పర్యావరణ అనుకూల పదార్థాలు, జీవ ఆధారిత పద్ధతుల సామర్థ్యాన్ని ఈ అధ్యయనం హైలైట్ చేస్తోందని వివరించారు. డాక్టర్ విశాల్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రమేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మే 10 న పటాన్చెరులో 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు

### ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చేరు ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు మే 10వ తేదీన పటాన్చెరు పీవీ నరసింహారావు ఆడిటోరియం కేంద్రంగా ఏర్పాటు చేసిన 10వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పటాన్చెరులోని తన నివాసంలో కరాటే పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో




జాతీయస్థాయి కరాటే పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడ పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు మార్షల్ ఆర్ట్స్ నిర్వాహకులు రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 27.

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావానికి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాయపోల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన పోరాటాలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన రోజుల నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన కీలక సంఘటనలను గుర్తుచేసుకుంటూ నాయకులు ప్రసంగించారు. ఉద్యమ కాలంలో ఎదురైన ఇబ్బందులు, త్యాగాలను స్మరించుకుని అమరుల సేవలను కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాధనలో పోషించిన నాయకత్వాన్ని గుర్తుచేసుకుంటూ, రాష్ట్రం ఏర్పడిన తరువాత పది సంవత్సరాల పాటు అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేస్తూ నినాదాలతో సందడి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, హామీల



అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్లు మహమ్మద్ పర్వీజ్, మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ రాజు, నాయకులు జీవన్ రెడ్డి, స్వామి, నవీన్, అక్బర్, వెంకట్ రెడ్డి, చంద్రం, మహేష్ తదితరులు, గ్రామాల సర్పంచ్లు, అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - గ్రామ గ్రామాన పార్టీ పథకాల ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జండా ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుతున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫామ్ వద్ద బారాస జెండాను పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్ ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన ఉద్యమ పార్టీ బారాస అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చివరగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఘనత బారాస పార్టీకి దక్కిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా చాలా వెనకబడుతుందని దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలేనన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ దేశంలోనే అగ్ర రాష్ట్రంగా పేరు తెచ్చుకుంటే, ఇప్పుడు పాలకుల నిర్లక్ష్యం వలన అట్టడుగున నిలిచే పరిస్థితి నెలకొంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు చావును సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్షకు దిగిన గొప్ప నేతని కొనియాడారు. అంతేగాక ఆయన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించి రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకం చేసిన పోరాట యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ మాజీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మిశివనంది, నేతలు శ్రవణ్, అమీర్, దేవదాస్, ఎరుకల సాయిలు, రఫిక్, రవి, నాగం రాజయ్య, అరవింద్ గౌడ్, నాగరాజ్, అల్లం శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి



మండలంలోని భిక్కనూరు గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం జై తెలంగాణ.. జై కేసీఆర్...జై సురేందర్...అంటూ నినాదాలు చేశారు. పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక స్థానాల్లో గెలుపొంది రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోనె కిష్టయ్య, పిరంగళ్ళ లక్ష్మయ్య, మేతరి జయరాజ్, భూమిగారి రాజు, శేరిపల్లి మహేందర్, అక్బర్ పాషా, చాకలి అనిల్, ముల్కి అనిల్, సంగ్యారీ బాబు, వంశీ, గోనే గంగారాం, లింగయ్య, భూపతి, కురుమ ఆశయ్య, దానియేల్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు వైద్య పరీక్షల నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆరోగ్య కేంద్రంలో సోమవారం 32 మంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని మత్తమాల ఆరోగ్య కేంద్రం వైద్యుడు శరత్ కుమార్ తెలిపారు. వీరికి బీపీ, హెచ్బీ, పరీక్షలు చేసి ఆర్బిఎస్ టెస్టులు, కాల్షియం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రతి మూడో నెల, ఐదవ నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవా లన్నారు. రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్స్ డబుల్ డోస్ వేసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, క్యారెట్స్, బీట్రూట్, పల్లి పట్టీలు తినాలని సూచించినట్లు ఆయన తెలిపారు. రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ శుక్ రోజులు పెట్టించామన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల పాటు తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించామ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# గో సంరక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

### - తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన విహెచ్పి బజరంగ్దళ్ నేతలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : గోసంరక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని, ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలలో గోమాతకు ఎంతో ప్రాధాన్యమైన స్థానం ఉందన్నారు. అమ్మ తర్వాత అమ్మ అంతటి స్థానాన్ని భారతీయ సంస్కృతిలో గోమాతకు ఇస్తామన్నారు. అలాంటి గోమాతలను విచ్చలవిడిగా వధిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం నిరోధించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేగాక గో సంరక్షణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాదె తిరుపతి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధులు తులసీదాస్, వినోద్, నాగరాజు గౌడ్, నవీన్, హర్షవర్ధన్, రాజు, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఉన్నత స్థాయి సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే

### - ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, హౌసింగ్ ఎండీ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చ జరిగింది. పథకాల అమలు వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అలాగే నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.

సొంత ఇల్లు నిర్మించుకోవా లని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల కుటుంబాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. "మాకు స్వంత ఇల్లు వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశం మా జీవితంలో కొత్త ఆశలు నింపింది" అని పలువురు లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, గృహాల పంపిణీని సమయానికి పూర్తి చేయాలని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే ప్రస్తావించిన కొన్ని ముఖ్య సమస్యలు...

2014 సంవత్సరానికి ముందు ఇల్లు మంజూరు అయ్యిందనే కారణంతో ప్రస్తుతం మంజూరు పొందిన వారికి బిల్లులు రావడం లేదని, దీనిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. బతుకు దెరువు కోసం 4 వీలర్ వాహనం కొనుగోలు చేసిన పేదలకు ఇల్లు మంజూరు చేయకపోవడం అన్యాయమని, వారికి మినహాయింపు ఇవ్వాలని సూచించారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తాండాలు ఎక్కువగా ఉండటంతో, అక్కడ గుడిసెల స్థానంలో ఇళ్ళు నిర్మించేందుకు అటవీ శాఖ నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించి గిరిజనులకు గృహ నిర్మాణానికి అనుమతులు కల్పించాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి

### - రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించిన కదా ఆలస్యం ఎందుకు..?
### - సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యం లో మే 10 వరకు గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ లు పూర్తి చేసి శంకుస్థానకు కు సిద్ధం చేయండి
### - రాజీవ్ పార్క్ లో పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27( ప్రజా కలం): రూ.3 కోట్లతో వ్యయంతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్దరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజీవ్ పార్క్ లో పర్యటించి పనులను పరిశీలించి మున్సిపల్ అధికారుల కు పలు సూచనలు చేశారు.

రాజీవ్ పార్క్ ఎంట్రెన్స్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్న చోట ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేప్ డిజైన్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న బ్లాక్ గ్రానైట్ స్థానం లో వేరే టైల్స్ ను ఏర్పాటు చేయాలని సూచిం చారు. పార్క్ లో ఉన్న మ్యూజిక్ ఫౌంటెన్ పాడైన నేపథ్యం లో కొత్త అధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని రోజూ సాయంత్రం వేళలో రెండు పాటల తో ఫౌంటెన్ నడిచే విధంగా ఉండాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో



మాట్లాడి సూచించారు. ఇప్పుడు మంజూరు అయిన 3 కోట్ల తో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మ్యూజిక్ ఫౌంటెన్ ల తో పాటు, 2d,3d లేజర్ ఫౌంటెన్ లు, పార్క్ లో మిగిలిపోయిన అన్ని పనులకు సంబంధించి పూర్తి ప్రతిపాదనలను బుధవారం లో గా సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేక కృత్రిమ పాండ్ ను నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. పాండ్ లో పెడల్ బోట్లు, సందర్శకులు కూర్చునే విధంగా పాండ్ చుట్టూ బెంచి లు ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు.

పార్క్ లో ప్రత్యేకంగా స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యం లో మే 10 లోగా పార్క్ లో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని , పార్క్ ముందు భాగం లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫౌండేషన్ స్టోన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారుల కు జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ, కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# గుండెపోటుతో సీనియర్ న్యాయవాది మృతి...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి



పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది లక్ష్మణయ్య 92 గుండెపోటుతో సోమవారం తదిశ్వాస విడిచారు. 92 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన ఒకసారిగా కుప్పకూలడంతో ఆయన కుటుంబ సభ్యులు సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు. ఒక కుమారుడు శివకుమార్ కామారెడ్డి కలెక్టరేట్లో స్టాటిస్టిక్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. లక్ష్మయ్య ఎల్లారెడ్డి పట్టణంలో సుదీర్ఘ కాలం పాటు న్యాయవాదిగా విధులు నిర్వహించారు. న్యాయవాదులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామమైన నాగిరెడ్డిపేట మండలంలోని చీనూరు గ్రామంలో జరుగుతాయని అతడి కుమారుడు శివకుమార్ వెల్లడించారు.

# మోర్తాడ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 27:

మోర్తాడ్ పట్టణ కేంద్రంలో భాను హై స్కూల్ పదవ తరగతి 2003-




2004 విద్య సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 22 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఆత్మీయ కలయికకు ఆ నాటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆనందంగా గడపడం జరిగింది అని పాఠశాల కరస్పాండెంట్ దినేష్ టీచర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి,ప్రసాద్ ,శివాజీ , రాజన్న ,సాయి ప్రసాద్ , బాలరాజు,తదితరులు పాల్గొనడం జరిగింది...

# పటాన్చెరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### హాజరైన పటాన్చెరు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ రెడ్డి మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చేరు ఏప్రిల్ 27 (ప్రజా కలం) ప్రతినిధి

నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంత పార్టీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఏకైక పార్టీ అయిన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. వారితోపాటు పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య గడిల శ్రీకాంత్ గౌడ్ గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని టిఆర్ఎస్ అంటే పరాయి పాలకుల చేతుల్లో మన భాష మన యాస మన నీళ్లు, మన నిధులు అన్యాయం అవుతున్న వేల విముక్తి కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఒక విప్లవం అని అన్నారు నా రాష్ట్ర ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఈ ప్రాణం ఉన్న ఒకటే పోయినా ఒకటే అని విప్లవ స్ఫూర్తితో తెగించి, ఆమరణ నిరాహార దీక్షతో దాదాపు చావును ముద్దాడి ఢిల్లీ పెద్దల గుండెల్లో సింహ స్వప్నమై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు, తెలంగాణ జాతిపిత, మన తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ని గుర్తు చేశారు టిఆర్ఎస్ పార్టీకి సాధ్యం కాదని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన లెగసీ ఉందని, అందుకొరకు రాష్ట్ర ప్రజలను ఏకం చేసి సకలజనుల సమ్మె, పెన్ డౌన్, మిలియన్ మార్చ్ లాంటి దేశంలోనే కానీ వినీ ఎరగని రీతిలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేసిన నిబద్ధత కలిగిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఉద్ఘటించారు నాడు నై తెలంగాణ అన్న పార్టీలు,నేడు తామే తెలంగాణ రాష్ట్రానికి అవుతామని ప్రజలను మభ్య పెట్టేలా ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే అజెండాగా కలిగిన ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ పటాన్చెరు బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజ్ యాదవ్ బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్ నర్ర బిక్షపతి పృథ్వీ రాజ్ కల్వగడ్డ రాజ్ కుమార్ పరమేష్ యాదవ్ బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, పెద్దలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులకు మంగళం..

# ముడుపులే "మూలం"!

-అనుమతులు నాలుగు.. నిర్మాణం ఒకటి
-ఒకే ఒక విద్యుత్ మీటర్ తో నాలుగు అంతస్తులకు విద్యుత్ సరఫరా
-విద్యుత్ లైన్ మెన్ సహాయ సహకారాలు పుష్కలంగా
-విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకుంటారా?
-విద్యుత్ కనెక్షన్ ఇచ్చి తర్వాత నల్లాల బిగింపు
-సీతారాంపురం కాలనీలో దర్జాగా అక్రమ నిర్మాణాలు
-బహుళ అంతస్తులు అనుమతులపై అయోమయం
-సక్రమంగా జరగని బహుళ అంతస్తుల నిర్మాణం
-ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు
-నిర్మాణ అనుమతులలో లోపాలు
-నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం పూర్తి
-అడ్డుకోవలసిన అధికారులు ఎక్కడ?
-అమ్యమ్యాలకు నిరభ్యంతర పత్రం అందించారా?
-జీ.వో.నెంబర్ 168 ప్రకారమే ఎత్తైన భవనాల నిర్మాణం జరిగిందా?
-హైడ్రాకు ఫిర్యాదు చేసిన స్థానికులు
-18 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులు నిర్మించే భవనాలకు అనుమతుల్లో జాప్యం
-అక్రమ నిర్మాణాలపై బల్దియా ఉక్కుపాదం ఎప్పుడు?









**పటాన్ చేరు ఏప్రిల్ 27 (ప్రజా కలం)ప్రతినిధి**

పటాన్‌చెరు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని జిహెచ్ఎంసి నిర్ణయించిన.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతి లేకుండా నిర్మించిన అదనపు అంతస్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని జిహెచ్ఎంసి స్పష్టం చేసిన, బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. అక్రమ నిర్మాణాలు, ఉల్లంఘనలను నిరోధించడంలో నగరపాలక సంస్థలు సిటీ ప్లానర్లది కీలక పాత్ర. వీరిలో కొందరు అదనపు అంతస్తుల విషయంలో ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ఉన్నతాధికారులు చెప్పారని పట్టించుకోవడం లేదు. సిటీ ప్లానర్ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సీతారామపురం కాలనీలో అనుమతికి మించి ఫ్లోర్లు..**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీలో అనుమతులకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్లు వెలుస్తున్న చీఫ్ సిటీ ప్లానర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నది ఆరోపణ. ఈ విషయం తెలిసిన పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులున్నాయి. అదనపు ఫ్లోర్ల విషయంలో అధికారులు హడావుడి చేసి వెనక్కి వచ్చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ఉందా? అనే అనుమానం కలిగే స్థాయిలో అదనపు అంతస్తుల నిర్మాణం సాగుతోంది. అదనపు అంతస్తులు, అక్రమ నిర్మాణాలపై పట్టణ ప్రణాళిక అధికారులు.. వారి తప్పిదం లేదన్నట్టుగా చేతులు దులిపేసుకుంటున్నారు. రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని నాలుగు అంతస్తులు నిర్మాణం పూర్తి చేశారు. ఫిర్యాదులు చేస్తే సిబ్బంది లంచాలు మరిగి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇళ్లు, భవన, బహుళ అంతస్తుల నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని చెప్పడమే తప్ప ఇలాంటి చర్య లేకపోవడంతో నిర్మాణదారులు ఆడింది ఆటగా మారింది. పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టంనుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అనుమతులు మెరకే నిర్మాణాలు కొనసాగుతున్నాయా లేదా అని అధికారులు పరిశీలించడం లేదు. ఇంతలా అక్రమాలు జరుగుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇలాంటి సెట్ బ్యాక్ లేకుండా జిరెండు అంతస్తులు అనుమతులతో నాలుగు అంతస్తుల భవనాలను నిర్మించేశారు.

ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నా యి. అధికారుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అధికారుల చేతివాటం ఉండటంతో ఇలాంటి నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని పలువురు అధికారుల తీరుపై విమర్శలు చేస్తున్నారు.

**అన్ని శాఖల మేనేజ్...**

సీతారామపురం కాలనీలో భవన నిర్మాణాల్లో కొత్త ట్రెండ్ నడుస్తోంది. స్థల యజమానులతో ఒప్పందం కుదురుచ ుకుంటున్న దేవలపర్లు.. అటు రాజకీయ నాయకులు, ఇటు జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్, రిజిస్ట్రేషన్ ఇలా అన్ని డిపార్ట్మెంట్ అధికారులను మేనేజ్ చేసి నిర్మాణ పనులు చేపట్టేశారు. ఉన్న స్థలంలో డేవలపర్లు తమకు అవసరమున్నట్లు భవనం నిర్మించే శారు.

**అంతస్తుకు ఐదు నుంచి ఆరు లక్షలు...**

అక్రమ నిర్మాణాలకు సంబంధించి అంతస్తుకు బట్టి జిహెచ్ఎంసి అధికారులు అక్రమార్జన సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక్కో అంతస్తుకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. భవనం ఎన్ని అంతస్తులు నిర్మిస్తే అంత మొత్తం నిర్మాణదారులు సమర్పించుకోవాల్సి ఉంటుందంట. ఇందులో కొందరు ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, ఇతరులకు కూడా వాటాలు వెళ్తాయని ప్రచారం జరుగుతోంది. అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసి యంత్రాంగం స్పందించకపోవడానికి అక్రమార్జనే కారణమని చెబుతున్నారు. టౌన్ ప్లానింగ్ లోని కొందరు అధికారులు, సిబ్బంది చేతివాటం బిల్డర్లకు వరంగా మారుతుందనే చెప్పాలి.

**బిల్డర్లతో కుమ్మక్కై అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు...**

విద్యుత్ అధికారులు బడా నిర్మాణ సంస్థలతో కుమ్మక్కై, నకిలీ ఆక్యుపెన్సి పత్రాలతో విద్యుత్ నియంత్రికలు, కనెక్షన్లు ఇస్తున్నారు. భవన నిర్మాణదారులు విద్యుత్తు కనెక్షన్లు పొందెందుకు అక్రమదారులు తొక్కుతున్నారు. అంటే ఏదో 50, 100 గజాల్లో ఇళ్లు కట్టుకునే సామాన్యులు కాదు. ఆకాశహార్మాలు నిర్మిస్తున్న బడా సంస్థలే ఈ అడ్డదారులు తొక్కిట్కందుకు పాల్పడుతున్నారు. నకిలీ ఆక్యుపేన్సీ పత్రాలు (ఓ సి) సమర్పించి, బిల్డర్లతో కుమ్మక్కై అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారు.

**నాలుగేళ్లుగా పనులు సాగుతున్న...**

ఈ చిత్రంలోని బహుళ అంతస్తుల నిర్మాణం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీలో సాగుతోంది. దీనికి రెండు అంతస్తుల అనుమతులే ఉన్నాయి. అదనంగా ఇంకో రెండు అంతస్తులు అనుమతులకు విరుద్ధంగా నిర్మించేశారు. నిర్మాణదారు వెనక అధికార పార్టీ నేత ఒకరు ఉన్నారు. ఆయన అండదండలతో సుమారు నాలుగేళ్లుగా పనులు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు ఇటువైపు చూడడం లేదు. రూ. కోట్ల వ్యయంతో నిర్మిస్తూ ఒక్కో ఫ్లాటును రూ.లక్షల్లో విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అనుమతులు లేకుండా నిర్మించడంతోపాటు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు లంచాలకు మరిగి అక్రమ నిర్మాణాలకు, బహుళ అంతస్తులకు సహాయ సహకారాలు పుష్కలంగా అందిస్తున్నారు. వారి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని చెప్పాలి.నాలుగు అంతస్తుల బహుళ నిర్మాణం పూర్తయింది.ఒకే ఒక విద్యుత్ మీటర్ తో నాలుగు అంతస్తులు అక్రమార్కులు పూర్తి చేశారు.

ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం జరిగితే విద్యుత్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నట్టు.. అమ్యమ్యాలు భారీ మొత్తంలో తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.ఈ అక్రమ నిర్మాణానికి సహకరించిన జిహెచ్ఎంసి, విద్యుత్, మంచినీటి సరఫరా, అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## మంద బుద్ధి మహమ్మారిలా పెరుగుతుంది - లయన్ కిరణ్



**హైదరాబాద్,ఏప్రిల్ 27(ప్రజా కలం ప్రతినిధి)**

మంద బుద్ధి కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని సూచిర్ ఇండియా ఎండీ లయన్ కిరణ్ తెలిపారు. ఈ మంద బుద్ధి పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రము లో మంద బుద్ధి తో బాధపడుతున్న వారి కోసం పని చేస్తున్న సుమారు వంద ఎన్జీఓ లతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశంను రవీంద్ర భారతి నీర్వహించారు. మంద బుద్ధి ఎలా నివారణ చేయవచ్చు, ఎటువంటి థెరపి లు అందుబాటులో ఉన్నవి అనే అంశాల పై నిపుణుల సలహాలు, సూచనలు అందించారు. పేదల కుటుంబంలో మందబుద్ధి తో జన్మించిన పిల్లలు కోసం వేల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి లేదని తెలిపారు. అటువంటి వారికి ప్రభుత్వం,సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.వంద మందిలో నలుగురు పిల్లలు మంద బుద్ధితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంద బుద్ధికి గల కారణాలు ఏమైనా పేదలు వైద్యం కోసం డబ్బు వెచ్చించే స్థితిలో లేరని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అదీనం లో సేవలు అందిస్తున్న సంస్థ సహకారం తో పిల్లలకు థెరపిలు అందిచ్చేలా చెర్యలు తీసుకుంటామని వివరించారు. రాబోయే రోజుల్లో ఈ ఆటిషం పై పెద్ద ఎత్తున ఉద్యమిష్టమన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో ఎన్ జీ ఓ లు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 29న ఖైరతాబాద్‌లో 'హోమియో ఫెస్ట్'



**హైదరాబాద్,ఏప్రిల్ 27(ప్రజా కలం ప్రతినిధి)**

హోమియోపతి వైద్య పితామహుడు డా. శామ్యూల్ హానిమన్ 271వ జయంతిని పురస్కరించుకుని, హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం.ఎ.టి) ఆధ్వర్యంలో 'హోమియో ఫెస్ట్' ఈ నెల 29న ఖైరతాబాద్‌లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె.గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి డా.జి. దుర్గాప్రసాద్ రావు తెలిపారు.

ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్ర దేశ్ మాజీ ముఖ్య కార్యదర్శి,సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్.వి. సుబ్రహ్మణ్యం,తెలంగాణ ప్రభుత్వ పవర్,ఎనర్జీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.హోమియో ఫెస్ట్‌లో భాగంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి హోమియోపతిక్ గ్రాడ్యుయేట్స్,పోస్ట్ గ్రాడ్యుయేట్స్,ప్రాక్టీషనర్ల కోసం సైంటిఫిక్ సెషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, స్లోగన్,మెమ్,రీల్స్,క్విజ్, లైవ్ స్కిట్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా యువ వైద్యులల్లో సృజనాత్మకత,క్లినికల్ నైపుణ్యాలు,వైద్య విజ్ఞానం పెంపొందుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత హోమియో వైద్యుడు డా. ఎన్. రామయ్య స్మారక ఉపన్యాసం నిర్వహించబడనుండగా, కర్ణాటకకు చెందిన సీనియర్ వెటర్నరీ డాక్టర్ డా. పి.కె.నిజలింగప్ప 'వెటర్నరీ హోమియో వైద్యం'పై ప్రసంగించనున్నారు.ఇదే సందర్భంలో కిమ్స్ హాస్పిటల్ విద్యా విభాగం సహకారంతో హెచ్.ఎం.ఎ.టి ఆధ్వర్యంలో నిర్వహించే 'క్లినికల్ అబ్జర్వర్షిప్ కోర్స్'ను కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డా.బి. భాస్కర్ రావు ఆవిష్కరించి ప్రారంభించనున్నారు. ఐసిఆర్‌హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి,కిమ్స్ స్కిల్ ట్రైరో విభాగానికి చెందిన సయ్యద్,కృష్ణ స్వరూప్‌లు కోర్స్ వివరాలు వెల్లడించారు.హోమియో ఫెస్ట్ ముగింపు వేడుకకు భారత ప్రభుత్వ మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.ఇదే సందర్భంగా రాష్ట్రంలోని అన్ని హోమియో వైద్య కళాశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌ను సత్కరించనున్నట్లు ఉపాధ్యక్షుడు డా.,మధు వారణాసి తెలిపారు.ఈ కార్యక్రమానికి జివ్స్ హోమియోపతి వైద్య కళాశాల స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. కార్యక్రమంలో డా. రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా. రఘురాం,మెంబర్ డా. కల్పనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com